మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్
మంగళవారం
14-11-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 286
పేజీలు : 8

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

కార్తీక మాసం, మంగళవారం, తిథి. పాడ్యమి మ.02.36 వరకు, నక్షత్రం: అనురాధ, ఉ:03.23 వరకు, వర్జ్యం: ఉ.08.55-10.29 వరకు, దుర్ముహూర్తం: ఉ.08.38-09.23 వరకు, రాహుకాలం: మ.02.48-04.12 వరకు

అధికారంలోకి వస్తే అయోధ్య దర్శనం ఉచితం: అమిత్‌షా

భోపాల్, నవంబర్ 13 : మధ్యప్రదేశ్‌లో తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రజలను అయోధ్య దర్శనానికి తీసుకెళతామని హామీ ఇచ్చారు. ఎలాంటి ఖర్చు లేకుండా దశలవారీగా అందర్నీ అయోధ్యకు తీసుకెళ్తాం అని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలనూ ఈ విషయాన్ని ప్రస్తావించినట్లు చెప్పారు. సోమవారం విదిశలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. మధ్యప్రదేశ్లో ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. నవంబర్ 15కు ప్రచారాలు ముగియనున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ పార్టీలు ప్రచారంలో వేగం పెంచాయి. ప్రచారంలో భాగంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా కాంగ్రెస్పై నిప్పులు చెరిగారు. నేను బీజేపీ అధ్యక్షునిగా ఉన్నప్పుడు రామ మందిర నిర్మాణ తేదీ ఎప్పుడని రాహుల్ గాంధీ అడిగేవారు. ఇప్పుడు చెబుతున్నా జనవరి 22న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట జరుగుతుంది అని అమిత్ షా అన్నారు.

సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం

24 గంటలు నాణ్యమైన కరెంట్ ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ

అభ్యర్థుల గుణం, వారి పార్టీల చరిత్ర చూసి ఓటెయ్యాలి

ధరణితో గోల్‌మాల్‌కు ఆస్కారం లేదు

దమ్మపేట ప్రజాఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

భద్రాద్రి జిల్లాలో రెండు చోట్లా సభలు సక్సెస్

దమ్మపేట, నవంబర్ 13 (మనం న్యూస్): సీతారామ ప్రాజెకు నిర్మాణంతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు కట్టాలని ఏ కాంగ్రెస్ నేతా ఆలోచన చేయలేదు. తమ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే దీని నిర్మాణం 70 శాతం పూర్తయింది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం అవుతుందని కేసీఆర్ పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా అశ్వారావుపేట బీఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ దమ్మపేట మండలం మల్లారం గ్రామంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఎన్నికలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి, ఆలోచించి ఓటెయ్యాలని ప్రజలను కోరారు. అభ్యర్థుల మంచి చెడుతో పాటు వారి గుణం గురించి ఆలోచించాలి. అంతేగాకుండా అభ్యర్థుల వెనుక ఉన్న పార్టీల చరిత్ర చూడాలి. అధికార మిస్తే వారు చేసే పనులేంటి, పేదల పట్ల, ..మిగతా 2లో

భద్రాచలం, పినపాక అభివృద్ధి చేస్తా

వరద నివారణకు కరకట్ట నిర్మాణం 1000 కోట్లతో చేపడతాం

రెండు నియోజకవర్గాల్లో దళితబంధు అమలు చేస్తాం

లక్ష్మీపురం ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్

తెలంగాణలో

నిశ్శబ్ద విప్లవం రాబోతుంది

యశస్వినిని గెలిపించుకోవాలి

టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి

బీఆర్ఎస్, బీజేపీల నుంచి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

తొర్రూరు, నవంబర్ 13 (మనం న్యూస్) : తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతుందని, దానిలో బీఆర్ఎస్ కొట్టుకుపోవడం ఖాయమని టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి సమక్షంలో మాజీ మంత్రి యతి రాజా రావు తనయుడు వడ్డె కొత్త ఎల్లి సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, దేవరుప్పుల మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ ఉప సర్పంచ్ కేతువుల రేణుక-కొండయ్య, రాయపర్తి మండలనికి చెందిన బీజేపీ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల్ రెడ్డి, బురహాన్ పల్లి ఎంపీటీసీ బిజ్జాల సంధ్యా సోమనాథం, నాయకులు చిలువేరు జగదీష్, సత్యనారాయణ, కిశోర్, పసునూరి సోమిరెడ్డి, మహేష్ రెడ్డి, తొర్రూరు మండలం నుండి చిన్నల కిషన్ యాదవ్, కొనగంటి కృపాకర్ రాజు, చిన్నాల అశోక్, పసులాది యాకస్వామి వారితో పాటు సుమారు 200 మంది కాంగ్రెస్‌లో చేరారు. సోమవారం హైదరాబాదులో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వారికి ..మిగతా 2లో

గంగుల... దమ్ముంటే బహిరంగ చర్చకు రా..

తీగలగుట్టపల్లి ఆర్వోబి నిధులు తెచ్చిందెవరో తేల్చుకుందాం..

పేదలకు రేషన్ బియ్యం ఇస్తోందెవరో చర్చిద్దాం..

పౌరసరఫరాల మంత్రివై ఉండి.. ఒక్క కొత్త రేషన్ కార్డు ఎందుకివ్వలే?

పొరపాటున గంగుల గెలిస్తే నరకం చూపిస్తడు..

పోరాడుతుందెవరో... దోచుకునేదెవరో ఆలోచించండి..

బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ కుమార్

కరీంనగర్, నవంబర్ 13 (మనం బ్యూరో): గంగుల కమలాకర్ దమ్ముంటే చర్చకు రా.. తీగలగుట్టపల్లి నిధులు తెచ్చిందెవరో తేల్చుకుందాం.. నిధులు తెచ్చిన నన్ను ..మిగతా 2లో



చిదిమేసిన నిప్పురవ్వ

నాంపల్లి భారీ అగ్ని ప్రమాదం

చిన్నారితో సహా 9 మంది మృతి

కొందరు ఊపిరాడక చనిపోగా.. మరికొందరు సజీవ దహనం

మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది

కార్లు, ద్విచక్ర వాహనాలు కూడా దగ్ధమయ్యాయి

ప్రమాద ఘటన.. పరిశీలనకు మంత్రులు కేటీఆర్, తలసాని

హైదరాబాద్, నవంబర్ 13 (మనం న్యూస్): నాంపల్లి బజార్ ఘాట్ లో జరిగిన అగ్ని ప్రమాద ఘటన నగరం ఉలిక్కిపడేలా చేసింది. సోమవారం ఉదయం 9.30 గంటలకు నాంపల్లిలో జరిగి భారీ అగ్ని ప్రమాదంలో చిన్నారితో సహా 9 మంది మృతిచెందారు. దీంతో నాంపల్లి ప్రమాద ఘటన వద్ద కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ప్రమాదంలో తొమ్మిది మంది చనిపోయారు. వీరిలో కొందరు ఊపిరాడక ..మిగతా 2లో

కాంగ్రెస్ పార్టీ డొకా మాటలు చెప్పదు

అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలు

ఖమ్మం అనేక భావజాలాలకు నిలయం

బీఆర్ఎస్ పాలనలో ప్రశ్నించడమే నేరమైంది

ఖమ్మంలో తుమ్మలను గెలిపించాలి

సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం, నవంబర్ 13 (మనం బ్యూరో): అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని సిఎల్‌పి నేత మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీష్ రావులాగా కాంగ్రెస్ పార్టీ డొకా మాటలు చెప్పదన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిందే చేస్తుందని, చేసేదే చెప్తుందని పేర్కొన్నారు. ఖమ్మం కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ సమన్వయ సమావేశం ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ, కాంగ్రెస్ ప్రచార కమిటీ కోక న్వీనర్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు హాజరాయ్యరు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలకులు ..మిగతా 2లో

అధికారంలోకి వస్తాం..

6 గ్యారంటీ పథకాలు అమలు చేస్తాం

హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యం

ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 13 (మనంన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజలకిచ్చిన 6 గ్యారంటీ పథకాలు కచ్చితంగా అమలు చేస్తామని ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు వారి అనుచరులతో కలిసి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సక్షమంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నేను మంత్రిగా ఉన్న సమయంలో ఫణిగిరి గుట్ట వద్ద దేవదాయ పరిధిలో ఉన్న ల్యాండ్‌ను గృహ నిర్మాణ శాఖకు కొనుగోలు చేసి పట్టణంలోని నిరుపేదలకు ఇండ్లు అందించే లక్ష్యంతో మోడల్ కాలనీ నిర్మించానని టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నేటికిని పేదలకు పంచలేదన్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అధికారంలోకి రాగానే అర్హులైన పేదలకు మోడల్ కాలనీ ఇండ్లను పంచుతానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చనరవి, మాజీ మున్సిపల్ చైర్మన్ ..మిగతా 2లో

ఫామ్ హౌస్‌ల బీఆర్ఎస్‌ను తరిమికొట్టండి

బీఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలకు రూ.కోట్ల ఆస్తులెలా వచ్చాయి..?

కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి క్రిస్టోఫర్ తిలక్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13 (మనం న్యూస్): పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో అవినీతి, అక్రమాలకు పాల్పడి కోట్లాది రూపాయల ఫామ్ హౌస్‌లను ఏర్పాటు చేసుకున్న బిఆర్ఎస్ మంత్రులు, ఎమ్మెల్యేలను ఈ ఎన్నికల్లో ప్రజలు ఓడించి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని ఒక్కో మంత్రి పది చొప్పున ఫామ్ హౌస్‌లను మాత్రం సంపాదించారని ఆరోపించారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అధ్యక్షతన 26 డివిజన్ల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కరీంనగర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్‌తో కలిసి తిలక్ ముఖ్య ..మిగతా 2లో

తుమ్మలది ఆది నుండీ అధర్మ పోరాటమే..

ఆయన చెప్పినట్లు చేస్తే రేవంత్‌రెడ్డి నామినేషన్‌నూ తిరస్కరించాల్సి వస్తుంది

ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, నవంబర్ 13 (మనం బ్యూరో): ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అది నుండీ అధర్మ పోరాటమే చేస్తున్నారని ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ఎద్దేవా చేశారు. ఖమ్మంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పువ్వాడ మాట్లాడారు. ఖమ్మంలో పాత రుగ్మతలు ఇంకా కంటిన్యూ అవుతునే ఉన్నాయి. తుమ్మల నాగేశ్వర రావుకి అధర్మం పోరాటం బాగా అలవాటు.. గతంలో నా మీద పోటి చేసి ఓడిపోయినప్పుడు కూడా కోర్టులో కేస్ వేసి ..మిగతా 2లో

మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయాలి

బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

గులాబీ కండువా కప్పుకున్న పాల్వాయి స్రవంతి

కేటీఆర్ సమక్షంలో చేరిక

2

కేసీఆర్ బాధితుల పక్షాన నేను ముందుంటా

మిగతా.. 3లో

పేదల భూములు లాక్కున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి

గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్

పువ్వాడ నామినేషన్‌ను తిరస్కరించాలి

ఎన్నికల కమిషన్ నిబంధనలకనుగుణంగా నామినేషన్ పత్రాలు లేవు

ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశా.. దీనిపై న్యాయపోరాటం చేస్తా

మాజీ మంత్రి, కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, నవంబర్ 13 (మనం బ్యూరో): బిఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ నామినేషన్ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా లేదని, దీనిని తిరస్కరించాలని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఖమ్మంలోని ఎస్ఆర్ గార్డెన్స్‌లో సోమవారం జరిగిన విలేకర్ల సమావేవంలో తుమ్మల మాట్లాడుతూ ఎన్నికల సంఘ నిబంధనల ప్రకారం 8 కాలాలలో ఉండాల్సిన ఫార్మెట్‌ను పువ్వాడ అజయ్ కేవలం 6 కెలలోలోనే నింపారంటూ నామినేషన్ జిరాక్స్ ప్రతులను విలేకర్లకు చూపించారు. ఇదే విషయాన్నీ ఖమ్మం అసెంబ్లీ ..మిగతా 2లో

మంచిమాట

శత్రువు నిన్ను ఎంత బాధపెట్టినా శత్రువు ముందు బాధపడకు ఎందుకంటే నీ బాధ వారికి ఇంకా సంతోషాన్ని ఇస్తుందే కానీ కనికరించేలా చేయదు కష్టమో, నష్టమో నవ్వుతూనే ఉండు నీ నవ్వే వారి గుండెలో మంట పెట్టేది.

శుభోదయం

గంగుల... దమ్ముంటే బహిరంగ చర్చకు రా..

(మొదటిపేజీ తరువాయి)

పిలువకుండా కొబ్బరికాయ కొట్టి తానే నిధులు తెచ్చినట్లుగా ఫోజు కొడుతున్నవ్.. దమ్ముంటే తీగలగుట్టపల్లికి రా.. నిధులు తెచ్చిందెవరో బహిరంగంగా చర్చిద్దాం.. అంటూ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. సోమవారం కరీంనగర్ జిల్లా తీగలగుట్టపల్లిలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్‌కు చెందిన కూర అనిల్ కుమార్, చింటూ సహా పలువురు నాయకులు బీజేపీలో చేరగా, వారికి బండి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గంగుల కమలాకర్ పౌరసరఫరాల శాఖ మంత్రిగా వ్యవహరించినప్పటికీ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఎందుకు జారీ చేయలేదని ప్రశ్నించారు. ఆర్ఓబికి 153కోట్ల రూపాయల నిధులు తాను తీసుకువస్తే గంగుల కమలాకర్ సిగ్గులేకుండా వారి ఫొటోలను పెట్టుకుని తనకు కనీస సమాచారం ఇవ్వకుండా ప్రారంభించారన్నారు. మూడు సార్లు గెలిచిన గంగుల కమలాకర్ ప్రజలకు చేసిందేమీ లేదని, దోచుకోవడం దాచుకోవడం తప్ప ఆయన చేసిన అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. తాను ప్రశ్నించే గొంతుకనని, తనకు పిసికిచంపాలని చూస్తున్నారని బండి వ్యాఖ్యానించారు. పొరపాటున గంగులను గెలిపించినా, కేసీఆర్ మళ్లీ అధికారంలోకి వచ్చినా ప్రజలకు నరకం చూపిస్తారని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే ఊళ్లల్లో భూములను కబ్జా చేసుకుంటారని, బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపిస్తే నగరంలోని భూములను, గుట్టలను మాయం చేస్తారని, పోటీ చేస్తున్న ముగ్గురు అభ్యర్థులను ఒక్కసారి బేరీజు వేసుకోవాలని, మీకోసం కొట్లాడేదెవరు? మీకోసం జైలుకుపోయిందెవరు? మిమ్ముల్ని దోచుకునేదెవరో ఆలోచించాలని పేర్కొన్నారు. పొరపాటున గంగుల కమలాకర్ గెలిస్తే కమీషన్ల కోసం కాంట్రాక్టర్ ను బెదిరించి తీగలగుట్టపల్లిలో ఆర్వోబీ పనులు నిలిపివేయించే ప్రమాదం ఉందని వ్యాఖ్యానించారు. ఓడిపోతాననే భయంతో ఎంఐఎంతో కలిసి గంగుల కమలాకర్ కుట్రలు చేస్తున్నారని, గెలిస్తే మేయర్ పదవిని ఎంఐఎంకు ఇవ్వాలని కుట్ర చేస్తున్నారన్నారు. తన ఇంటిపై గతంలో ఎంఐఎం గూండాలతో దాడులు చేయించి భయపెట్టేందుకు యత్నించింది ప్రజలందరికీ తెలుసన్నారు. ఓటమి భయంతో బిఆర్ఎస్, కాంగ్రెస్‌లు చేసే తప్పుడు ప్రచారాన్ని నమ్మకుండా అందరూ ఒక్కటై పువ్వు గుర్తుకు ఓటేసి ఘన విజయాన్ని అందించాలని బండి సంజయ్ విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రాబోతుంది

(మొదటిపేజీ తరువాయి)

కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందని, గెలిచేది నిలిచేది కాంగ్రెస్‌నే అని తెలిపారు. డిసెంబర్ 3న కాంగ్రెస్ అధికారంలోకి రావడాన్ని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. అందరం ఐక్యంగా ఉంటేనే విజయం సాధ్యమని, చీలిపోతే కూలిపోతామని.. కూలి పోతే జీవితాలు నాశనం అవుతాయన్నారు. పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు నిధులు నియామకాలు ఎక్కడికి పోయాయో తెలియదని, సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏ హామీలను అమలు చేయలేదన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలన్నారు. అందుకే తెలంగాణ ప్రజల కోసం సోనియమ్మ ఆరు గ్యారంటీలను ప్రకటించారన్నారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామన్నారు. పాలకుర్తిలో ఎర్రబెల్లి అరాచకాలు పెరిగాయని, ఆయన వ్యవహారంతో మోసపోయిన వారంతా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటున్నారని స్పష్టం చేశారు. మరో మారు ఎర్రబెల్లి గెలిస్తే పాలకుర్తిలో ఆగడాలకు అడ్డు ఉండదన్నారు. ఎంతో భవిష్యత్తు ఉన్న ఆడబిడ్డ యశస్విని రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్లు గోసపడక తప్పదని ఆమె అన్నారు.

చిదిమేసిన నిప్పరవ్వ

(మొదటిపేజీ తరువాయి)

చనిపోగా, మరికొందరు సజీవ దహనమయ్యారు. మృతుల్లో నలుగురు మహిళలు, ఒక చిన్నారి ఉన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన 8 మందిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. మరికొందరు కూడా మంటల్లో చిక్కుకున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఈ ప్రమాదంలో అపార్ట్మెంట్ ముందు పార్క్ చేసిన కార్లు, ద్విచక్ర వాహనాలు కూడా దగ్ధమయ్యాయి. ప్రమాదంపై స్థానికుల నుంచి సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులు వెంటనే ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అగ్నిమాపక సిబ్బంది నాలుగు ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పుతున్నారు. అపార్ట్‌మెంట్‌లో ఉన్న 15 మందిని రెస్క్యూ సిబ్బంది సురక్షితంగా బయటకు తీశారు. దట్టమైన పొగలు కమ్ముకోవడంతో ఊపిరాడక కొంత మంది అపస్మారక స్థితికి చేరుకుని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

నాంపల్లి ఘటనపై సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. తక్షణమే పటిష్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. తీవ్రంగా గాయపడ్డవారికి మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాగా.. నాంపల్లి వద్ద పరిస్థితిని పరిశీలించడానికి.. మంత్రులు కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వెళ్లారు. అక్కడ పరిస్థితిని పరిశీలించి మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడనున్నారు. ప్రమాదం జరిగిన బిల్డింగులు భవన యజమాని రమేష్ జైష్వాల్‌గా గుర్తించారు అధికారులు. ఐదు అంతస్తుల భవనంలో రమేష్ జైష్వాల్ భారీగా కెమికల్ డబ్బాలు నిల్వచేశారు. రమేష్ జైష్వాలకి ప్లాస్టిక్ తయారు చేసే ఇండస్ట్రీ ఉన్నట్లుగా గుర్తించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో పెద్ద ఎత్తున కెమికల్స్ నిల్వచేసినట్లు సమాచారం. 150 పైగా కెమికల్ డబ్బాలను నిల్వచేసినట్లు అధికారులు తెలిపారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కెమికల్ డబ్బాలో ఒకసారిగా అగ్నిప్రమాదం జరిగింది. కెమికల్ డబ్బాలలో అగ్నిప్రమాదం సంభవించడంతో ఒక్కసారిగా భవనాన్ని వ్యాపించి మంటలు చెలరేగాయి.. మంటల్లో అద్దె కుంటున్న జనాలు ఒకరిబిక్కిరి అయి.. దట్టమైన పొగతో ఊపిరాడక చనిపోయినట్లు పోలీసులు వెల్లడించారు. మంటలో మరికొందరు సజీవమైనట్లుగా గుర్తించారు. భవనంలో డీజిల్ పెట్రోల్ ఆయిల్ లేదని, మంటలకు కెమికల్ డబ్బాలే కారణమని పోలీసులు తెలిపారు.

భద్రాచలం, పినపాక అభివృద్ధి చేస్తా

బూర్గంపహాడ్, నవంబర్ 13 (మనం న్యూస్): భద్రాచలం, పినపాక నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తానని సిఎం కేసీఆర్ పేర్కొన్నారు. భద్రాచలంలో వరదల నివారణకు వెయ్యి కోట్లతో కరకట్ట నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సోమవారం సాయంత్రం జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సిఎం కేసీఆర్ ప్రసంగించారు. భద్రాచలం, పినపాక బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే దళిత బంధు ప్రాజెక్టును పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని ఒకేసారి అమలు చేస్తామని కెసిఆర్ హామీ ఇచ్చారు. గత వరదల్లో 14 వేల కుటుంబాలకు పదివేల సాయం చేసామన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వంద పడకల వైద్యశాల నిర్మాణం చేశామని, ఇప్పటికే రాష్ట్రంలో 103 డయాలసిస్ సెంటర్లు ప్రారంభించామని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం లో పలు వాగులపై బ్రిడ్జిల నిర్మాణం చేపడతామన్నారు. బిటిపిఎస్ థర్మల్ ప్లాంట్‌తో యువతకు ఉపాధి కల్పించినట్లు తెలిపారు. పోడు భూములకు పట్టాలి ఇచ్చిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పోడు రైతులకు తక్షణమే రైతుబంధు, రైతు బీమా సదుపాయం కల్పించామని, వారిపై ఉన్న కేసులను ఎత్తివేశామని తెలిపారు. రైతులకు ఇబ్బంది లేకుండా 300 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రమంతా త్రీఫేస్ కరెంటు ఇప్పించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. ధరణి పోర్టల్‌లో బయోమెట్రిక్ ఉంటేనే భూమి బదలాయింపు సాధ్యమన్నారు. అనుకున్నట్టుగా కరకట్ట నిర్మాణానికి వెయ్యికోట్లతో శ్రీకారం చుడతానని అవసరమైతే రెండు రోజులు అధికారులతో అందరితో వచ్చి ఇక్కడే ఉంటానని, ఆ ప్రాజెక్టు ప్రారంభం చేస్తానని హామీ ఇచ్చారు.

గిరిజనులందరికీ పోడు పట్టాలివ్వాలి : రేగా కాంతారావు

ఈ ప్రాంతంలో గిరిజన బిడ్డలు ఎంతోమంది ఉన్నారని, వారందరికీ కూడా పోడుపట్టాలింకా అందలేదని, అందరికీ అందించాలని ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు పేర్కొన్నారు. అధిక శాతం దళితులు దళితబందు కోసం ఎదురుచూస్తున్నారని వారందరికీ పైలట్ ప్రాజెక్టుగా ఒకేసారి దళితబందు మంజూరు చేయాలని కోరారు.

భద్రాచలం, పినపాక రెండువైపులా కూడా కరకట్టకు శ్రీకారం చుట్టాలని, ఈ ప్రాంత ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సిఎం దృష్టికి తీసుకెళ్లారు. తొలుత సీఎం హెలిపాడ్ చేరుకోగానే పినపాక, భద్రాచలం అభ్యర్థులు రేగా కాంతారావు, తెల్లం వెంకట్రావుతో పాటు ఎంపీలు కవిత, నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తదితరులు సిఎంకు ఘనంగా స్వాగతం పలికారు. తొలుత కళాకారులు పాటలు పాడుతూ ఉంటే వారితోపాటు లయబద్ధంగా రేగా కాంతారావు డ్యాన్స్ చేశారు.

సీతారామ ప్రాజెక్టుతో ఉమ్మడి జిల్లా సస్యశ్యామలం

(మొదటిపేజీ తరువాయి)

రైతులపట్ల వారి వైఖరి ఏంటనేది ఆలోచించి ఓటెయ్యాలని కోరారు.

24 గంటలు కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

దేశంలో 24 గంటల పాటు నాణ్యమైన కరెంట్ ఇ స్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని కేసీఆర్ పేర్కొన్నారు. 24 గంటలు కరెంటు కావాలి అంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. మూడు గంటల కరెంటు సరిపోతుందని, అలాగే ధరణి ఎత్తివేస్తామని కాంగ్రెస్ వాళ్లు చెబుతున్నారని, వారి మాటల్ని ఆలోచించాలన్నారు. ధరణిని ఎత్తివేస్తే రైతుబంధు ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నించారు. తిరిగి తహశీల్దార్ కార్యాలయాల్లో లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వారు ఎన్ని మాటలు చెప్పినా వారి గెలిచేది లేదు చచ్చేది లేదని ఎద్దేవా చేశారు. అశ్వారావుపేట ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు చాలా మంచి వ్యక్తి అని, వివాదాలకు దూరంగా ఉంటాడని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన హర్నిశలు కృషి చేస్తాడని, అలాంటి వ్యక్తికి మరొకసారి ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు.

అశ్వారావుపేట అభివృద్ధి గురించి ఆలోచించాలి : మెచ్చా

తెలంగాణ ఏర్పడకముందు అశ్వారావుపేట ప్రాంతం ఏ విధంగా ఉందో, రాష్ట్రం వచ్చాక నియోజకవర్గం ఏయే రంగాల్లో ఎంత పురోగభివృద్ధి సాధించిందో ప్రజలు ఆలోచించాలని ఎంఎల్ఏ, బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు కోరారు. మల్లారంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన మాట్లాడుతూ సభకు వచ్చిన ప్రజానీకాన్ని చూసిన తర్వాత చెప్పలేనంత ఆనందంగా ఉందన్నారు.

పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

వేలాది మంది సభకు రావడంతో బిఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త జోష్ కనిపించింది. ఈ సభలో కేసీఆర్ సమక్షంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, ములకలపల్లి జడ్పిటిసి సన్నం నాగమణి, నాయకులు వగ్గెల పూజ, భూక్య ప్రసాద్ టిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. సీఎం కేసీఆర్ స్వయంగా కండువాలు కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో మొదటిసారి సిఎం రావడంతో భారీగా స్వాగతం పలికారు. అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలోనే జనం రావడంతో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది. అలరించిన ధూంధాం..

తెలంగాణ అంటేనే ఆటా, పాట. అందుకు తగ్గట్లుగానే బీఆర్ఎస్ సాంస్కృతిక విభాగం ఏర్పాటు చేసిన ధూంధాం కార్యక్రమం అలరించింది. గాయని మధుప్రియ పాడిన పాటలకు యువకులు గులాబీ జెండాలు చేతబట్టి ఆటపాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ అశ్వారావుపేట నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి ఉప్పల వెంకటరమణ. రాజ్యసభ సభ్యుడు బండి పార్థసారథిరెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మధుసూదనాచారి, రైతుబంధు జిల్లా సమితి అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, దొడ్డకుల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తుమ్మలది ఆది నుండీ అధర్మ పోరాటమే..

(మొదటిపేజీ తరువాయి)

ఓడిపోయాడు.. ఇప్పుడు నా నామినేషన్ ను తిరస్కరించాలని తుమ్మల ఫిర్యాదు చేశారు. ఆయనకు ఎన్నికల అధికారులు సమాధానం ఇచ్చారు.. అఫిడవిట్‌లో అన్ని సరిగ్గా పొందుపరచినా తుమ్మల చెప్పగానే రిటర్నింగ్ ఆఫిసర్ రద్దు చేస్తారా అంటూ పువ్వాడ ప్రశ్నించారు. అయన చెప్పినట్టు చేస్తే మంచోళ్ళు, చెయ్యకపోతే చెడొళ్లా.. అని ప్రశ్నించారు. తప్పులు ఉంటే నోటీస్ ఇస్తారు.. నాకు ఎలాంటి నోటీస్ ఇవ్వలేదు.. ఇవ్వలేదు అంటే నా నామినేషన్ సరైంది అనేగా.. నామినేషన్ దాఖలు చేసేటపుడు అక్కడ అందరూ ఉన్నారు. రిటర్నింగ్ అధికారితో పాటు ఎలక్షన్ కమిషన్ అధికారులు కూడా ఉన్నారు. వాళ్ళందరూ నా నామినేషన్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. తప్పుడు అఫిడవిట్ ఇస్తే ఆమోదించడానికి వాల్లేమన్న నా చుట్టాలా.. తప్పుడు అఫిడవిట్ సమర్పిస్తే నాకు ఉదయం 10.30 గంటలకే నోటీస్ ఇచ్చేవారు. నాకు అన్ని అర్హతలు ఉన్నాయి అని అధికారులు సమాధానం ఇచ్చారు. డిపెండెన్స్ లేనప్పుడు ఎందుకు పెట్టాలి. 2018లో చూపించా.. ఇపుడు నా కుమారుడు డిపెండెంట్ కాదు. గతంలో నా కుమారుడుకి పెళ్లి జరగలేదు, ఇప్పుడు పెళ్లి అయ్యింది. వాడికి జీతం వస్తుంది..ఇప్పుడు డిపెండెంట్ కాదు కాబట్టి చూపించలేదన్నారు. అఫిడవిట్ అనేది ఆస్తులు, లావాదేవీలు ఉంటే చూపించాలి. సమగ్ర సమాచారం తెలియచెప్పాలి. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రెండు చోట్ల నామినేషన్ వేశారు. కొడంగల్‌లో అతను నామినేషన్ వేసిన సెట్‌లో ఏడు కాలాలు ఉన్నాయి. ఈసీ ఫార్మాట్ ప్రకారం లేదు. మీరు చెప్పేనట్టుగా చెయ్యాలి అంటే ముందుగా రేవంత్ రెడ్డి నామినేషన్ రద్దు చెయ్యాల్సి ఉంటుందన్నారు. రిటర్నింగ్ అధికారి తప్పు చేస్తే కోర్టు వెళ్లొచ్చు కానీ బెదిరించడం ఏంటి. మీకు సలహా ఇచ్చింది ఎవరో.. మీ సమయం, నా సమయం వృధా చేయడం తప్ప ఏమైనా పనికొచ్చేది ఉందా అన్నారు. అధర్మ పోరాటం కాదు, ధర్మ పోరాటం చెయ్యాలని తుమ్మలకు సూచించారు. అబద్ధపు ప్రచారం చెయ్యకండి, మీ నలభైఏళ్ల రాజకీయ జీవితానికి మచ్చలా మిగిలిపోతుంది. గతం నుండీ ఇన్నేళ్ల పాటు మీరు చేసింది ఇదే. ఓటమిని తట్టుకోలేక ఇలా చేస్తున్నావ్. దమ్ముంటే ధర్మ పోరాటం చెయ్యాలి.. వెన్ను పోటు రాజకీయాలు ఎందుకన్నారు. ఎన్నికల్లో ధైర్యంగా పోరాటం చెయ్యాలి, పిరికోడు మాత్రమే ఎన్నుపోటు పొడుస్తారు. గతంలో నా మీద కేసు వేసి ఓటమి పాలయ్యారు. హుందాతనంగా ఉండాలి, ఇప్పటికే మిమ్మల్ని ప్రజలు తిరస్కరించారు. ఇంత నీచమైన రాజకీయాలు ఎప్పుడు చూడలేదు, ఇది మా కర్మ అనుకుంటున్నామన్నారు. ఖమ్మంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు చెప్పుకుని ఓట్లు అడుగుతున్నా.. మీరు కూడా మీరు ఎం చేశారో.. ఎం చేస్తారో చెప్పి ఓట్లు అడగండి. నన్ను ఎదుర్కొలేకనే నా నామినేషన్ తిరస్కరించాలి అనడం హాస్యాస్పదం. ప్రజలను బురిడీ కొట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈసారి కూడా గతంలో జరిగిన విధంగానే జరగబోతుందని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ ఆర్జెసి కృష్ణ, మేయర్ పునుకొల్లు నీరజ, డిసిసిబి ఛైర్మన్ కూరాకుల నాగభూషయ్య, సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్, ఏఎంసి ఛైర్మన్ దోరేపల్లి శ్వేత తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయాలి

మునుగోడు, నవంబర్ 13 (మనం న్యూస్): మునుగోడు నియోజకవర్గానికి చెందిన ఏఎంసీ సభ్యురాలు కాంగ్రెస్ పార్టీ పాల్వాయి స్రవంతి సోమవారం రోజున తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీ కేటీఆర్ సమక్షంలో గులాబి కండువా కప్పుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడంతో తీవ్ర నిరాశ ఎదురయింది మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్వాయి స్రవంతికి సముచిత స్థానం కల్పించకపోవడంతో బీఆర్ఎస్ పార్టీలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగురవేయాలని కోరారు కాంగ్రెస్ అభ్యర్థి రాజగోపాల్ రెడ్డికి నియోజకవర్గ ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఫలితం శూన్యమే అని కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మండల నాయకులు మారగొని అంజయ్య గౌడ్, ఏలగలగూడెం ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి అధ్యక్షులు జిట్టగోని మల్లేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు అధ్యక్షులు గాదపాక అంజయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మోహన్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఈదులకంటి శంకర్ గౌడ్, ఆడెపు అంజయ్య, ఆడెపు నాగరాజు, బోయపల్లి లింగయ్య గౌడ్, జిట్టగోని స్వామి యాదవ్, ఓబీసీ సెల్ అధ్యక్షులు చోల్లేటి నరసింహ చారి, మునుగోడు మండల యూత్ నాయకులు మారగోని ఉదయ్ కుమార్ గౌడ్, మునుగోడు మండల యూత్ నాయకులు మేకల రాకేష్ రెడ్డి గొదల రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

దొంతగాని శ్రీనివాస్, కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావన్, వీర్లపాటి గాయత్రి భాస్కర్, సతీష్, యడ్ల విజయ్, ముఖ్యనాయకులు ఆదెర్ల శ్రీనివాస్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, తేజవత్ రవినాయక్, సైదులునాయక్, కుక్కడపు మహేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రచారం.. పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇంఛార్జ్‌లు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హమీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 210బూత్‌లో యడ్ల విజయ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫామ్ హౌస్‌ల బీఆర్ఎస్‌ను తరిమికొట్టండి

(మొదటిపేజీ తరువాయి)

అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సొమ్ముతో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు కోట్ల రూపాయల విలువ చేసే ఫామ్ హౌస్‌లు కట్టుకున్నారన్నారు. కరీంనగర్ నుండి హైదరాబాద్ వెళ్లే దారిలో శామీర్ పేట పరిధిలోని సెవెన్ హిల్స్ హోటల్ వద్ద స్థానిక మంత్రి గంగుల కమలాకర్‌కు కోట్ల విలువ చేసే పెద్ద ఫామ్ హౌస్ ఉందని, అది ఎవరి సొమ్ముతో కట్టుకున్నారని ప్రశ్నించారు. మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ 35 ఎకరాల్లో పచ్చటి పొలాల మధ్య స్విమ్మింగ్ పూల్‌తో కూడిన ఫామ్ హౌస్ కట్టుకున్నారని తెలిపారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు ఫామ్ హౌస్‌ల నిర్మాణాలకు మాత్రమే ప్రాధాన్యతనిచ్చి, ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేశారని శ్రీనివాస్ ఆరోపించారు. బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి వల్ల తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. కెసిఆర్ దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని చెప్పి మాట మార్చాడని, కేజీ టు పీజీ ఉచిత విద్య, దళిత బంధు, బిసి బంధు, డబుల్ బెడ్ రూమ్ లాంటి హామీలను ఇచ్చి తుంగలో తొక్కారని విమర్శించారు. కెసిఆర్ హామీలు ఇస్తుంటారు తప్ప అమలు చేయరని, నీళ్లు నిధులు నియామకాలు కెసిఆర్ ఫ్యామిలీకి వచ్చాయన్నారు. కరీంనగర్‌లో గంగుల కమలాకర్ నటుడైతే, బండి సంజయ్ మహానటుడని వారు చెప్పేవన్ని కల్లబొల్లి కబుర్లేనన్నారు. అభివృద్ధి పేరిట ఒకరు, హిందుత్వం పేరిట మరొకరు ప్రజలను మరోసారి వంచించేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ప్రజల మనిషి పురుమల్ల శ్రీనివాస్‌కు అండగా ఉంటూ, సోనియా గాంధీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ఘన విజయం సాధించేలా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మెన్నేని రోహిత్ రావు, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, ఎడి.తాజ్, పడాల రాహుల్, శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, మునిగంటి అనిల్, అబ్దుల్ రెహమాన్, మల్యాల సుజిత్ కుమార్, సిరాజ్ హుస్సేన్, ఎస్ఎ.మోసిన్, లింగంపల్లి బాబు, సయ్యద్ అఖిల్, మన్నె జీవన్, కుర్ర పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ డొకా మాటలు చెప్పదు

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలకు చెందాల్సిన సంపదను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఆర్థిక దోపిడీ ఉండదని, అందుకే ఆరు గ్యారెంటీ ల హామీల అమలుకు నిధుల కొరత ఉండదని అన్నారు. ఖమ్మం అనేక భావ జాలాలకు నిలయమన్నారు. ఎవరి భావాజాలాన్ని వారు వ్యాప్తి చేసుకోవడానికి ఇన్నాళ్లు ఖమ్మంలో ప్రజాస్వామ్యయుత, స్వేచ్ఛాయుత వాతావరణం ఉందన్నారు. బిఆర్ఎస్ పరిపాలనలో ప్రశ్నించడమే నేరంగా మారిందని, ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం పరిపాటిగా మారిందన్నారు. ఖమ్మం ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో బతకాలంటే కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావును గెలిపించాలని కోరారు. ఉమ్మడి ఖమ్మంలో పదికి పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్, మిత్రపక్షాలు విజయం సాధిస్తాయని సర్వేలు చెబుతున్నాయన్రాఉ. రాజకీయ అపార అనుభవం కలిగిన తుమ్మల నాగేశ్వర రావు ఎన్నడూ కక్షపూరిత రాజకీయాలు చేయలేదన్నారు. విలువలతో కూడిన రాజకీయాలు చేసేటి తుమ్మల లాంటి నాయకులు చట్టసభల్లో ఉండాలని, అందుకు ఖమ్మం ప్రజలు ఆయనను గెలిపించాలని కోరారు.

ఇద్దరు ఎంపిపిలు కాంగ్రెస్‌లో చేరిక

నేలకొండపల్లి, చింతకాని ఎంపీపీలు కాంగ్రెస్‌లో చేరారు. నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య పొంగులేటి సమక్షంలో, చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య భట్టి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం బిఆర్ఎస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు జావిద్, పలువురు కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

పువ్వాడ నామినేషన్‌ను తిరస్కరించాలి

(మొదటిపేజీ తరువాయి)

నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని అడిగితే నామినేషన్ అంతా సక్రమంగానే ఉందని పేర్కొన్నారని, దీనిపై జిల్

దుబ్బాక దంగల్‌లో నిలిచేదెవరు?

- హోరాహోరీగా ప్రచారం
- మిగిలింది పక్షం రోజులే

సిద్దిపేట, నవంబర్ 13, మనం న్యూస్: ప్రతినిధి: ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా రాజకీయ శ్లేషకుల దృష్టంతా దుబ్బాకపైనే కేంద్రీకృతమైంది. దుబ్బాకలో మూడు ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ పోరు ఉండడమే ఉత్కంఠకు కారణమని చెప్పవచ్చు. గతంలో జరిగిన ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ కంచుకోటగా ఉన్న దుబ్బాక కాషాయం కంచుకోటలోకి చేరడంతో సార్వత్రిక ఎన్నికల్లో ఓటరు ఎటువైపు తీర్పు ఇస్తాడో అన్న ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుత పరిస్థితులను చూస్తుంటే హోరాహోరీ పోరులో చివరికి గత ఎన్నికల ఫలితాల మాదిరిగానే రౌండ్ రౌండ్‌కు ఆసక్తి కలిగే అవకాశముంది. రామలింగారెడ్డి మరణంతో ఏర్పడ్డ ఉప ఎన్నికలో బీజేపి అభ్యర్థిగా బరిలో నిలిచిన రఘునందన్‌రావు సోలిపేట సుజాతపై స్వల్ప ఓట్ల ఆధిక్యతతో గెలుపొందడంతో దుబ్బాక ముఖచిత్రమే మారిందని చెప్పవచ్చు. అప్పటి వరకు క్షేత్ర స్థాయిలో ఊహించినంత బలంగా లేని బీజేపి అనూహ్య విజయం సాధించడం, ఫలితంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపి విస్తరించడానికి దుబ్బాక రోడ్‌మ్యాప్ వేసిందనే చెప్పక తప్పదు. ప్రస్తు తం బిఆర్ఎస్ అభ్యర్థిగా కొత్త ప్రభాకర్‌రెడ్డి, బీజేపి అభ్యర్థిగా రఘునంద న్ రావు, కాంగ్రెస్ అభ్యర్థిగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డిలు బరిలో ఉండడంతో పోటీ రసవత్తంగా మారింది.

మూడు పార్టీలకూ జీవన్మరణ సమస్యే

దుబ్బాకలో రాజకీయం మూడు పార్టీల భవిష్యత్తు రాజకీయాన్ని ప్రభావితం చేయనుంది. అభ్యర్థుల వ్యక్తిగత రాజకీయ భవితవ్యాన్ని నిర్దేశించడం కాకుండా పార్టీ ఉనికి కూడా వీరిపైనే ఆధారపడి ఉండొచ్చనే అర్థమవుతోంది. గత ఉప ఎన్నికల్లో గెలిచిన రఘునందన్‌రావు ఎట్టి పరిస్థితుల్లోనూ ఫలితాన్ని పునరావృతం చేయాలన్న ఏకైక లక్ష్యంతో ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎప్పటికప్పుడు స్థానిక నేతలను సమాయత్తం చేయడమే కాకుండా వివిధ పార్టీల నుండి చేరికలు కూడా భారీగానే జరుగుతుండడంతో మరోమారు బీజేపి విజయం ఖాయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలోనూ మెజార్టీ ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్‌కు ఉన్నప్పటికీ తన రాజకీయ చతురతతో రఘునందన్‌రావు విజయం సాధించగలిగాడు. మరోమారు ఉత్కంఠ పోరులో తనకు గెలుపు తథ్యమనే ధీమాతో రఘునందన్‌రావు ప్రచారం సాగిస్తున్నాడు. దుబ్బాకలో మరోమారు విజయఢంకా మోగించడం ద్వారా పార్టీలో తన ప్రాభవాన్ని మరింతగా మెరుగుపరుచుకోవడంతోపాటు, అత్యంత కీలక నేతగా మారే అవకాశం ఉంది. ఇక కాంగ్రెస్ విషయానికి వస్తే దుబ్బాక అభివృద్ధి ప్రదాతగా పేరున్న చెరుకు ముత్యంరెడ్డి సెంటిమెంట్ కలిసి రావడంతోపాటు ప్రస్తుతం అధికార పార్టీగా కాంగ్రెస్సే ప్రత్యామ్నాయమన్న పరిస్థితులు కలిసివస్తాయన్న ఆశాభావంతో కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో వంద రోజుల పాటు పాదయాత్ర నిర్వహించి అందరినీ కలవడం, సౌమ్యుడిగా పేరుండడం కాంగ్రెస్‌కు కలిసివచ్చే అంశంగా పరిగణించవచ్చు. ఇక బిఆర్ఎస్ విషయానికిస్తే పార్టీకి కంచుకోటగా ఉన్న దుబ్బాకను ఎలాగైనా హస్తగతం చేసుకోవాలనే ఉద్దేశంతో దుబ్బాక దండు సంగ్రామానికి సన్నద్ధమైంది. మెదక్ పార్లమెంట్ సభ్యులుగా కొనసాగుతున్న ప్రభాకర్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించిన నాటి నుండి క్యాడర్‌లో జోష్ పెంచడంతోపాటు పార్టీ క్యాడర్‌లో స్పీడ్‌ను పెంచారు. అనుకోకుండా పార్టీప్రచారంలో కత్తిపోటుకు గురవడం, మరో పది రోజుల పాటు ప్రచారం చేయడానికి వీలు లేని పరిస్థితులు ఉండడంతో ప్రచార బాధ్యతనంతా ద్వితీయ శ్రేణి నాయకత్వమే భుజాలపై వేసుకుంది. దుబ్బాక గెలుపు ఈ ఎన్నికల్లో అనివార్యమని భావిస్తున్న మంత్రి హరీష్‌రావు ఎప్పటికప్పుడు దిశానర్దేశం చేస్తుండడం, అందుకు అనుగుణంగా క్యాడర్ సిద్ధమవుతుండడంతో ప్రచారంలో వేగం పెంచారు లోకల్ లీడర్స్. ఏది ఏమైనా ప్రస్తుతానికి ఫలానా పార్టీయే గెలుస్తుందన్న స్పష్టమైన అభిప్రాయమైతే లేకపోవడంతో మిగిలిన పక్షం రోజులు ఎవరు ఏ విధంగా ప్రజలను ప్రభావితం చేస్తారో, దుబ్బాక గడ్డపై జెండా ఎగుర వేస్తారో వేచి చూడాలి.

ప్రజలే బీఆర్ఎస్‌కు బలం

- రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్సే
- పదేళ్ళలో హుస్నాబాద్ రూపురేఖలు మారాయి
- మూడోసారి ఆశీర్వదించాలంటూ వేడుకోలు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్

హుస్నాబాద్, నవంబర్ 13, మనం న్యూస్ః ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చానని, వారే తన బలం అని హుస్నాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని 4, 16 వ వార్డుల్లో తన ఎన్నికల ప్రచారాన్ని సోమవారం నిర్వహించారు. ఆయన ప్రజలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్సేనని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని ఆయన కోరారు. తన రాజకీయ ప్రస్థానం సర్పంచ్ నుండి మొదలయ్యిందన్నారు. కేసీఆర్ దయవల్ల అవకాశాలు పొందడంతో పాటు నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతోనే ఇంత ఎత్తుకు ఎదిగానన్నారు. ప్రజలంతా కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోకు ప్రజల్లో మంచి ఆదరణ వస్తున్నదని, పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఆయన తెలిపారు. మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే హుస్నాబాద్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తా అన్నారు. నాడు హుస్నాబాద్ నియోజకవర్గం ఎలా ఉండే ఇప్పుడెట్లా అయ్యిందో ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. దశాబ్దల కాలంగా పాలించిన కాంగ్రెస్ తెలంగాణను వందేళ్ల వెనక్కి తీసుకుపోయిందన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు అర్రులు చాచి ఉన్నారని, ఈ క్రమంలో మోసపూరిత హామీలు, పథకాలను ప్రకటిస్తున్నారని విమర్శించారు. కర్ణాటకలో అధికారంలో ఉన్న ఈ పథకాలను అక్కడ ఎందుకు అమలు చేయడంలేదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ ఎలా అమలు చేస్తారంటూ నిలదీయాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. బీఆర్ఎస్‌కు బాస్‌లు లేరని, ప్రజలే బాస్‌లని ప్రజలకు అవసరమైన పథకాలను కేసీఆర్ ఎవరి అనుమతి లేకుండానే అమలు చేస్తారన్నారు. ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, జడ్పీవైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఏడబోయిన రజిని, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అన్వర్, కౌన్సిలర్‌లు వాల సుప్రజ, పట్టణ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

జనగామ గడ్డ కొమ్మూరి అడ్డా

- ప్రాంత అభివద్ధి కోసం ప్రాంతీయ వాసున్నీ గెలిపించుకుందాం
- కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోరుతూ గడప గడపకు ప్రచారం

జనగామ, నవంబర్ 13, మనం ప్రతినిధి : జనగామ ప్రాంత అభివద్ధి కోసం జనగామ నియోజకవర్గ వాసుడైన కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని గెలిపించుకొని జనగామ గడ్డ పోరాటాల అడ్డా అని నిరూపించుకునే సమయం ఆసన్నమైందని జనగామ మహిళా కాంగ్రెస్ నినదించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గెలుపు కోరుతూ జిల్లా కేంద్రం 24వ వార్డులోని శివాలయంలో మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గడప గడపకు తిరుగుతూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. మహిళా కాంగ్రెస్ నాయకులతోపాటు జనగామ మున్సిపల్ కౌన్సిలర్ ఫోర్ లీడర్ గంగరబోయిన మల్లేశం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జాయ మల్లేశం వారితో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ నోముల సోమయ్య, ఐల శ్రీనివాస్ చిన్న గౌడ్, గుండ్ల శ్రీనివాస్, గోసుల మహేష్, కొడ శ్రీశైలం, మొలకల నరసింహులు, జిట్ట లక్ష్మణ్, నోముల ఉప్పలయ్య, ఐల రమేష్, నిల్గొండ కష్ణ, గంగరమైన వెంకటేష్, మోట మల్లేష్, గంగారబోయిన రాజు, తాటిపాముల సంపత్, బత్తుల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను నమ్మితే కటిక చీకట్లే

చిన్నకోడూరు, నవంబర్ 13, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రం కటిక చీకట్లపాలవుతుందని ఎంపిపి కూర మాణిక్యరెడ్డి అన్నారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో మా ఓట్లన్నీ గంపగుత్తగా హరీష్‌రావుకే వేస్తామని మండల ఈవెంట్స్ అసోసియేషన్ సభ్యులు ఏకగ్రీవ తీర్మానం చేశారు. తీర్మాన పత్రాన్ని ఎంపిపి మాణిక్యరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందించిన అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కాంక్షించే బిఆర్ఎస్ కావాలా.. రాబంధులాంటి కాంగ్రెస్ ప్రభుత్వం కావాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. రైతన్న సంతోషంగా ఉండేందుకు బిఆర్ఎస్ 24 గంటల కరెంటు ఇస్తే కాంగ్రెస్ 3 గంటల కరెంటు చాలంటుందని, ఈ విషయంపై రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందన్నారు. ప్రతి కుటుంబానికి సన్నబియ్యం, రూ.400 లకే గ్యాస్‌ను అందిస్తామని, రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి లక్షాయాభై వేల మెజార్టీతో ప్రజా రంజకుడు హరీష్‌రావుకే ఓటు వేసి గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, జిల్లా ఫారెస్ట్ కమిటీ మెంబర్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు ఉమేష్, సొసైటీ చైర్మన్‌లు సదానందం, కనకరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ కుంటయ్య, రామునిపట్ల సర్పంచ్ శ్రీనివాస్, పార్టీ సీనియర్ నాయకులు కొండం రవిందర్‌రెడ్డి, పుచ్చకాయల రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో గంగుల కమలాకర్ సెల్ ఫోన్‌లను పంచుతున్నారు

- కరీంనగర్ బిజెపి అభ్యర్థి బండిసంజయ్‌కుమార్

కరీంనగర్ బ్యూరో, నవంబర్ 13, (మనం న్యూస్): కరీంనగర్ నియోజకవర్గంలోని యువతకు గంజాయి అలవాటు చేసి మత్తులో ముంచిన గంగుల కమలాకర్, ఓటమి నుంచి తప్పించుకోవాలన్న ఉద్దేశ్యంతో సెల్ ఫోన్లను పంపిణీ చేస్తున్నారని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం వల్లంపహాడ్, రాంనగర్ ప్రాంతాల్లో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని యువతకు పంపిణీ చేసేందుకు బిఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఐదు వేల ఫోన్‌లను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఓటుకు పదివేల రూపాయలు అందించేందుకు అన్ని వనరులు ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా, ఎన్ని కోట్ల రూపాయలు పంపిణీ చేసినా ప్రజలంతా తమ వైపే ఉన్నారని, రాబోయే ఎన్నికల్లో బిజెపికి మద్దతు తెలిపి తనకు ఘన విజయాన్ని అందిస్తారని ధీమా వ్యక్తం చేశారు.

కేసీఆర్ బాధితుల పక్షాన నేను ముందుంటా

- పేదల భూములు లాక్కున్న కేసీఆర్‌కు గుణపాఠం చెప్పాలి
- ఆత్మాభిమానానికి, అధికార అహంకారానికి మధ్య పోరు
- గజ్వేల్ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్

కొండపాక, నవంబర్ 13, మనం న్యూస్: పేదల భూములు లాక్కొని వారి జీవితాల్లో దుఃఖాన్ని నింపిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని గజ్వేల్ నియోజకర్గ బీజేపి అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నియోజకవర్గంలోని కొండపాక మండలంలో బందారం అంకిరెడిపల్లి, దుద్దెడ, రాంపల్లి మర్పడగ, ఖమ్మంపల్లి, సిరిసిన గండ్ల, తిమ్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఆదివారం రాత్రి వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎంతో మందిని మోసం చేశారని, కేసీఆర్ బాధితులు లక్షల్లో ఉన్నారని, వారి పక్షాన నేను ముందుండి కోట్లాడుతానని ఈటల రాజేందర్ శపథం చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల పేదల భూములను బలవంతంగా లాక్కున్నారని, కోట్లాది రూపాయలు గడించేందుకు రియల్ ఎస్టేట్ వారికి అప్పగించారన్నారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కోసం 20 ఎకరాలు అవసరం ఉంటే 350 ఎకరాలు పేదల భూములు తీసుకొని వారికి తీవ్ర అన్యాయానికి గురి చేశారన్నారు. తాను కూడా ఒక బాధితుడినే అని, నా భూములు కూడా తీసుకున్నారని బాధితులందరికీ అండగా ఉంటానన్నారు. అన్యాయం, అణిచివేత, అవినీతి, అక్రమాలు ఎక్కడ ఉంటాయో అక్కడ తానుంటానని ధర్మానికి కట్టుబడి ఉన్న తనకు ఓటు వేసి ఆశీర్వదించాలిలని కోరారు. పాండవులకు, కౌరవులకు యుద్ధం జరుగుతుందని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఉన్న, ఏండేళ్లు మంత్రిగా పని చేసిన, కరోనా సమయంలో కాళ్లకు బట్టకట్టుకొని సేవ చేసిన నన్ను మామ, అల్లుళ్లు పార్టీ నుండి వెల్లగొట్టారన్నారు. రూ. 600 కోట్లు హుజురాబాద్‌లో ఖర్చు పెట్టి నన్ను ఓడించాలని అనుకున్నారు కానీ ప్రయత్నాలు ఫలించలేదన్నారు. నియోజకవర్గపరిధిలోని పలు గ్రామాల్లో భూములు లాక్కొని వేల కోట్లు దండుకున్నారు. రాష్ట్రంలో పేదవారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితబంధు, బిసిబంధు, యువతకు ఉపాధి అవకాశాలు ఇవ్వకుండా ఓట్లు దండుకొని మోసం చేశారన్నారు. ఈ ప్రాంత ఎమ్మెల్యే సెఈం అయి ఉండి గ్రామాల్లో పర్యటించక కేవలం ప్రగతి భవన్, ఫామ్‌హౌజ్‌కు మాతరమే పరిమితమయ్యారన్నారు. ఇంతకుముందు ప్రగతి భవన్ ఖాళీ చేయాల్సిందే అన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకంలో కేంద్ర వాటా ఉందని గుర్తు చేశారు. గ్రామాల్లోని తల్లిదండ్రులు కడుపు కట్టుకొని పైసా పైసా కూడబెట్టి హైదరాబాద్ కోచింగ్ సెంటర్లలో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు డబ్బులు పంపిస్తే పేపర్ లీకేజీలు చేసి వారి మరణానికి కారకుడు సీఎం కేసీఆర్ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. బీజేపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇల్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. దుద్దెలో ముదిరాజ్ సంఘం వారు ఈటల రాజేందర్‌కు మద్దతునిస్తూ ఏకగ్రీవ తీర్మానం అందించారు. ఇందులో గ్రామానికి చెందిన ఆరుగురు వార్డు సభ్యులు ఉన్నారు. అలాగే పలు గ్రామాల ప్రజాప్రతినిధులు ఈటల సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ కార్యక్రమంలో బీజేపి నాయకులు బైరి శంకర్, శశిధర్‌రెడ్డి, గురువారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

FORMAT C-7

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates

(As per the Commission's directions issued in pursuance of the Order dated 13-02-2020 of the Hon'ble Supreme Court in contempt petition(C) No.2192 of 2018 in WP(C) No.536 of 2011)

Name of Political Party : INDIAN NATIONAL CONGRESS PARTY
Name of the Election : General Legislative Assembly Election 2023
Name of State/UT : TELANGANA
Name of the Constituency : 99-GHANPUR (STATION) SC LEGISLTIVE ASSEMBLY
Name of the Candidate : SINGAPURAM INDIRA

Sl.No.			
1		Criminal antecedents	(3) Criminal cases are pending
	a	Nature of the offences	(1) Sec.188 IPC (2) Sec.420 R/w.Sec.34 of IPC (3) Sec.171E, 118 R/W Sec.34 I.P.C., & Sec.133 OREURPA
	b	Case No.	1) FIR No.222/2018 of P.S. Raghunathpally vide C.C.No. 251/2019. (2) FIR No.46/2020 of P.S., CCS Hyderabad. (3) FIR No.116/2023 of P.S.Velair
	c	Name of the Court	(1) PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM PRINCIPAL JUDICIAL FIRST CLASS MAGISTRATE AT JANGAON. (2) XII ADDL. CHIEF METROPOLITAN MAGISTRATE AT HYDERABAD CITY. (3) JUDICIAL FIRST CLASS MAGISTRATE AT JANGAON RESPECTIVELY.
	d	Whether charges have been framed or not (Yes/No)	-NO-
	e	Date of conviction, if any	-NILL-
	f	Details of Punishment undergone, if any	-NILL-
	g	Any other infromation required to be given	-NILL-
2		The reasons for the selection of the candidate. Selection shall be with reference to the qualifications, achievements and merit of the candidate and not mere "winnability" at the polls (not more than 100 words)	(1) The candidate being an educated women and social worker, she has been working for the development of downtrodden people in the society work at large scale. (2) The rationale behind the candidate's selection. Selection was based on the candidate's credentials, accomplishments, and worth rather than just "winnability" in the polls. (3) In comparison to the other candidates and their history, she was found to be suitable for being the candidate. Additionally she has stated that false FIRs have been lodged against her.
3		Reasons as to why other individuals without criminal antecedents could not be selected as candidates (not more than 100 words)	The offences are not of grave nature and seems to be based on political vendetta. Her image is supported by the local office bearers of the party as clean and upright image and she is found more suitable candidate to be selected as an M.L.A.

Sd/- T. KUMAR RAO
Senior Vice President Authorised Signatory

ఓటేలా వేసేది....?

- పంచాయతీ కార్యదర్శుల్లో ఆందోళన
- పోలింగ్ కేంద్రాల్లో డ్యూటీకే పరిమితమా

చిన్నకోడూరు, నవంబర్ 13, మనం న్యూస్ః 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్యబద్ధంగా తమ ఓటును వినియోగించుకోవాలని ఎన్నికల సంఘం విస్తృత ప్రచారం చేస్తుంది. ఓటు విలువ తెలుపుతూ ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు పంచాయతీ కార్యదర్శులకు బాధ్యతలను అప్పగించింది. ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవగాహన కల్పిస్తున్న పంచాయతీ సెక్రటరీలు తమ ఓటు వేస్తామా లేదా అన్న సందిగ్ధంలో ఉన్నారు. ఈనెల 30వ తేదీన అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు కావాల్సిన మౌలిక సదుపాయాల బాధ్యత పంచాయతీ కార్యదర్శులకు కేటాయించారు. సెక్రటరీలు నివసించే చోటుకు దూరంగా విధులను నిర్వహించడంలో ఓటు వేయడానికి ఆటంకాలు ఏర్పడుతున్నాయి. ఓ వైపు విధులను నిర్వర్తిస్తూనే మరో వైపు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుందామన్నా ఆ అవకాశం లేకుండాపోయిందని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల రోజున విధుల్లో ఉన్నట్లు దరఖాస్తు ఫారం 12కు ఆర్డర్ కాపీ జత చేయాల్సి ఉండగా అందుకు సంబంధించి ఉన్నతాధికారులు మౌఖిక ఆదేశాలు జారీ చేయడంతో పంచాయతీ కార్యదర్శుల్లో మరింత ఆందోళన నెలకొంది. ప్రజలకు ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరిస్తూ తమపై ఎన్నికల బాధ్యతను మోస్తూ ఎన్నికల్లో విధులు నిర్వర్తించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశాన్ని మనమూ కోరుకుందాం.

మంత్రి ఎర్రబెల్లికి గట్టి దెబ్బ

- దళితుల మధ్య చిచ్చు పెట్టిన ఎర్రబెల్లికి బుద్ధి చెప్పాలి
- ఎర్రబెల్లిని ఓడించి రాజకీయ సమాధి చేస్తా
- యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తాం
- దళితుల అంటే ఎర్రబెల్లికి చిన్న చూపు
- రాజకీయంగా ఎదగకుండా బానిసలుగా చేసి అణిచివేత
- పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీకి యువజన నాయకుడు, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి పసులాది ప్రశాంత్ రాజీనామా
- నేడు ఝాన్సీరెడ్డి సమక్షంలో 20 కుటుంబాలతో కాంగ్రెస్ చేరిన ప్రశాంత్
- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఝాన్సీ రాజేందర్ రెడ్డి

పాలకుర్తి, నవంబర్ 13, మనం న్యూస్ : పాలకుర్తిలో పంచాయతీ మంత్రి ముఖ్య అనుచరుడిగా కొనసాగుతూ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కార్యదర్శిగా తనదైన శైలిలో ప్రతిపక్షాలను ఎండగట్టి దయాకర్ రావుకు అత్యంత బలాన్ని చేకూర్చిన ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరడంతో ఎర్రబెల్లికి గట్టి దెబ్బ తగులింది. జనగామ జిల్లాలోని పాలకుర్తి మండలంలోని శాతాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన 5 వ వార్డు సభ్యుడు పసులాది ప్రశాంత్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు, తన రాజీనామా లేఖను మండల కమిటీకి పంపించినట్లు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలోని మండల నాయకుల వర్గ పోరులు ఒంటెద్దు పోకడలు ఏకపక్ష నిర్ణయాల వల్ల పార్టీలో కష్టపడి పని చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భజన పరులకే పెద్దపీట వేస్తున్నారన్నారు.

ఎర్రబెల్లి దొర పోకడలతో

వ్యవహరిస్తూ దళిత నాయకులను బానిసలుగా చేసి కించపరిచే విధానం నచ్చలేదన్నారు. ఈ నియోజకవర్గంలో ఏ ఒక్క దళిత నాయకున్ని దయాకర్ రావు ఎదగనివ్వలేదని మొన్నటికీ మొన్న దళిత బంధు ఆడియో రికార్డింగ్ విషయంలో వాళ్లలో వాళ్లే కొట్టుక సస్తారు అని తన దోరహంకారాన్ని ప్రదర్శించాడని వాఖ్యానించారు. నిరుద్యోగ యువకుడిగా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆశతో ఎదురు చూసానని టిఎస్పిఎస్ నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ పేపర్ లీకేజీలు చేసి నిరుద్యోగ యువకుల జీవితాలతో చెలగాటమాడుతూ యువతను బలి తీసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఒక్కటంటే ఒక్క ఇళ్ళు గత తొమ్మిది ఏళ్ల కాలంలో మంజూరు కాలేదని స్పష్టం చేశారు. అర్హులైన వారికీ వద్యాప్య పెన్షన్స్ వితంతువుల పెన్షన్లు కూడా అందలేదని కొత్త రేషన్ కార్డులు మంజూరు కాలేదన్నారు. గ్రామంలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని గ్రామాభివద్ధిలో బిఆర్ఎస్ పార్టీ మంత్రి దయాకర్ రావు పూర్తిగా విఫలమయ్యారని అందుకే పార్టీకి రాజీనామ చేస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రెండు రెండు వర్గాలుగా విభజించి ఒక్కరికి తెలియకుండా ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టించి వారిని విరోధులుగా చేసిన దయాకర్ రావు పాపం పండిందన్నారు. గ్రామంలో సిసి రోడ్లను పక్క గ్రామానికి చెందిన సర్పంచ్ కు ఇచ్చి కమీషన్లు దండుకున్న ఎర్రబెల్లి ఏ మొఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాడని ప్రశ్నించారు. గత 30 ఏండ్లుగా ప్రజా సేవకురాలిగా కొన్ని కోట్ల రూపాయలు వెచ్చించి నిస్వార్థంగా ఎన్నో సేవ కార్యక్రమాలు చేసిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి మంచితనం, సేవగుణం ప్రజల అభివద్ధి కోసం తన పట్టుదల నచ్చి ఝాన్సీరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిని యశస్విని రెడ్డి గెలుపు కోసం గ్రామానికి చెందిన 20 కుటుంబాలతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారిని కండువా కప్పి ఝాన్సీరెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ యశస్విని రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి పాలకుర్తి నియంత ఎర్రబెల్లిని ఓడించి రాజకీయ సమాధి చేస్తామని శపథం చేశారు.

పదిమందిని సంతోష పెట్టడమే నిజమైన పండుగ

- డాక్టర్ అనితా రెడ్డి

హనుమకొండ, నవంబర్ 13, మనం న్యూస్ : దివ్యాంగులు అనాథ పిల్లల మధ్య దీపావళి సంబరాలను డాక్టర్ అనితా రెడ్డి హనుమకొండ లోని స్పందన భదిరుల అనాథ పిల్లల ఆశ్రయం పిల్లలతో జరుపుకోవడం జరిగింది పండుగ సందర్భంగా పిల్లలకు దీపావళి టపాకాయలు, బాణాసంచా, స్వీట్లు అందజేయడం జరిగింది. పండుగ అంటే కేవలం మనం మాత్రమే సంతోషంగా ఉండటం కాదని ఇలాంటి పిల్లల మద్య జరుపుకుంటే అది ఎంతో సంతప్తి నందిస్తుందని అన్నారు. పిల్లలు కాకరపుల్లలు, బూచక్రాలు, చిచ్చు బుడ్లు వంటివి కాల్చుతూ ఆనందంగా కేరింతలు కొట్టారు. డాక్టర్ అనితా రెడ్డి అందరికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

49 వ డివిజన్ రామకృష్ణ కాలనీలో నాయిని ప్రచారం

హనుమకొండ, నవంబర్ 13, మనం న్యూస్ : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి సోమవారం హన్మకొండ 49 వ డివిజన్ రామకష్ణ కాలనిలో, ప్రగతినగర్ ఫేస్-2, సాయి కాలని, ఎన్ఐటి రోడ్ లో గడప గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. కాలనీ వాసులు హారతులతో స్వాగతం పలికి ఘనంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాగపురి దయాకర్, దొంతి తిరుపతి రెడ్డి, కట్ట రఘుపాల్ రెడ్డి, వంగాల తిరుపతి రెడ్డి, మల్లారెడ్డి, మధుకర్ రెడ్డి, సత్యం, సయ్యద్, సతీష్, సుజాత, స్రవంతి, శాంతి తదితరులు పాల్గొన్నారు.

లేడి ''సింగం యశస్విని'' రెడ్డికి లైన్ క్లియర్

పాలకుర్తి, నవంబర్ 13, మనం న్యూస్ : పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి కి తన అభ్యర్థిత్వంపై ఎన్నికల సంఘం క్లియరెన్స్ ఇచ్చింది. యశస్విని రెడ్డి స్థానికత పై తను సమర్పించిన డాక్యుమెంట్లపై బిఆర్ఎస్ కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేయగా ఎన్నికల సంఘం నామినేషన్ కు క్లియరెన్స్ ఇవ్వడంతో భయంతో ఎర్రబెల్లి వర్గం ఉరుకులు పరుగులు పెడుతొంది. ఎర్రబెల్లికి బిగ్ షాక్ ... పాలకుర్తి రిటర్నింగ్ అధికారి నామినేషన్ ఆమోదంతో దయాకర్ రావుకు గుండెదడ మొదలయ్యిందటున్నారు కాంగ్రెస్ వర్టీయులు. ఆర్వో నిర్ణయంతో ఎర్రబెల్లి వర్గం షాక్ తిన్నది. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లు సరిగ్గానే ఉన్నాయన్న రోహిత్ సింగ్ వెల్లడించారు.

మళ్లీ కాంగ్రెస్ రోజులు వస్తాయి- జనం బతుకులు బాగుపడతాయి

- మాయ మాటల కేసీఆర్ తెలంగాణకు చేసిందేమీ లేదులి
- రైతులకు ఉచిత ఎరువులు విత్తనాలు అంటూ దగా చేసిన కేసీఆర్
- రాబోయే ఎన్నికల్లో నిలిచేది కాంగ్రెస్- గెలిచేది కాంగ్రెస్
- కాంగ్రెస్ ను గెలిపిద్దాం-అభివద్ధిని ఆహ్వానిద్దాం : రేవూరి ప్రకాశ్ రెడ్డి

నడికూడ, నవంబర్ 13, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గం నడికూడ మండలం చర్లపల్లి, నార్లపూర్, వరికోలు గ్రామాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీని గెలిపించడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలపై పోరాటమే ధ్యేయంగా కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి చేపట్టిన ఎన్నికల ప్రచార యాత్ర విజయవంతంగా కొనసాగుతోంది. నడికూడ మండలం చర్లపల్లి నార్లపూర్ వరికోలులో చేసిన యాత్రకు ప్రజల నుండి మంచి స్పందన వచ్చింది. కెసిఆర్ సర్కార్ చేతకానితనాన్ని గురించి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతుంటే జనం చప్పట్లు కొట్టి అభినందించారు. ఇన్నేళ్లకు ఓ దమ్మున్న నాయకుడు వచ్చాడని ఆనందించారు. ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటి అమలు చేయని బిఆర్ఎస్ పాలన అవసరమా అంటూ ప్రజలను అడిగారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానన్నడం, దళితులకు మూడెకరాల భూమి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వంటి హామీలు ఇచ్చింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. 2004 నుంచి 2014 వరకు సాగిన కాంగ్రెస్ పాలనే బంగారమని, కేసీఆర్ బంగారు తెలంగాణ పాలన బూటకమని తేలిపోయిందన్నారు. 20 17 ఏప్రిల్ 14 న రైతులకు ఎరువులు పూర్తి ఉచితంగా ఇస్తామన్న కేసీఆర్ మాట తప్పారని విమర్శించారు. ఆ మాట నెరవేర్చకుండా మళ్లీ ఈసారి ఎన్నికల మేనిఫెస్టోలో మూడు బస్తాల యూరియా ఉచితంగా ఇస్తామని చెప్పడం కేసీఆర్ మాయమాటలకు నిదర్శనం అన్నారు. తిరిగి కాంగ్రెస్ పాలన వస్తేనే అభివద్ధి జరుగుతుందని వ్యాఖ్యానించారు. రూ 500 కే గ్యాస్ సిలిండర్, పేదల ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం, జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగ నోటిఫికేషన్లు, 18 ఏళ్లు నిండిన చదువుకునే యువతులకు ఎలక్ట్రిక్ స్కూటి, రైతుబంధు సాలుకు రూ.15 వేలకు పెంపు, కౌలు రైతులకు కూడా వర్తింపు, రైతన్నలకు ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ, సబ్సిడిపై సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా వంటి ఎన్నో ప్రయోజనాలు ప్రజలకు కలుగుతాయన్నారు. నిజమైన అభివద్ధి కావాలంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బంపర్ మెజారిటీతో గెలిపించి టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి కి కానుకగా ఇవ్వాలని ప్రజలను కోరారు. పార్టీని గెలిపించి ప్రజలకు మేలు చేసే బాధ్యతను తీసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచార యాత్రలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు గాజర్ల అశోక్, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైనార్టీలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

- కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేయాలి
- పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, నవంబర్ 13, మనం ప్రతినిధి : మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట వేసింది కేవలం బీఆర్ఎస్ సర్కారు మాత్రమేనని ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసేందుకు ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని బీఆర్ఎస్ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం జనగామలో ఏర్పాటు చేసిన ముస్లిం మైనారిటీ ఆత్మీయ సమ్మేళన సమావేశంలో పల్లా పాల్గొని మైనారిటీలను కలిసి కారు గుర్తును గెలిపించాలని ఓట్లు అడిగారు. షాదీ ముబారక్ వంటి వినూత్న పథకాన్ని ముస్లిం సంక్షేమాన్ని దష్టిలో ఉంచుకొని ముస్లిం మైనారిటీలకు దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని కూడా చేపట్టిందని గర్వంగా చెబుతున్నట్లు ఆయన అన్నారు. ఇవే కాకుండా అనేక సంక్షేమ కార్యక్రమాలను అన్ని వర్గాల ప్రజల కోసం ప్రభుత్వం చేపట్టిందని, తనను ఆదరించి జనగామ నియోజకవర్గ నుండి గెలిపించాలని ఆయన కోరారు. నియోజకవర్గ ఇంచార్జి ఖాజా ఆరిఫ్, అన్వర్ షరీఫ్, జహంగీర్ సభా అధ్యక్షులుగా పట్టణ మైనారిటీ అధ్యక్షులు సలీం తదితరులు సభా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా పల్లా ఆత్మీయంగా తనను ఆదరించి గెలిపించాలని విజ్ఞప్తి చేశాను. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెలంగాణ మే శాఖ మంత్రివర్యులు మహమూద్ అలీ తెలంగాణ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రివర్యులు పొన్నాల లక్ష్మయ్య, రాష్ట్ర రెమంత్రి మహమూద్ అలీ తదితరులు మాట్లాడుతూ పల్లాను గెలిపించి తీరాలని ముస్లింలను కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఇంతియాజ్ ఇషాక్, తెలంగాణ ఖాదీ, విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ చైర్మన్ యూసఫ్ జాహి జనగామ పట్టణానికి చెందిన మాజీద్, ఏజాజ్ అహ్మద్, కౌన్సిలర్ అన్వర్, జానీ, గులాం, సాజీద్, అక్తర్ అంజాద్, సుమెర్ తదితరులు పాల్గొన్నారు.

దోచుకోవడం దాచుకోవడం తప్ప అభివృద్ధి శూన్యం

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

నర్మెట్ట, నవంబర్ 13, మనం న్యూస్ : ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 15 వ తేదీన జనగామ ప్రిస్టన్ గ్రౌండ్లో లో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా మండలంలోని గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సోమవారం మండల కేంద్రంలో పలు సంఘాల నాయకులు ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు. నర్మెట్టలో రజక లు, పద్మశాలి, వడ్డెర, అమాలి సంఘం యూత్ సభ్యులు కాగా ఇప్పలగడ్డ గుంటూరు పల్లి మల్కాపేట గ్రామాలకు చెందిన ప్రజలు 1500 మంది కాంగ్రెస్ పార్టీలో సోమవారం చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. బంగారు తెలంగాణ అంటూ అప్పల తెలంగాణ గా బిఆర్ఎస్ పార్టీ 2014 లో ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడనెరవేర్చలేదన్నారు. కెసిఆర్ కుటుంబ పాలనే తప్ప అభివద్ధి చేసింది ఏమీ లేదన్నారు. మూడెకరాల భూమి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఉద్యోగ ఉపాధి కేజీ టు పీజీ దళితుని ముఖ్యమంత్రి ని చేస్తానని చేయలేదు. ఇచ్చిన హామీలు పేపర్ లీకు, పిల్లర్ వీక్ అన్న చందాగా తెలంగాణ రాష్ట్రం మారిందన్నారు. బిఆర్ఎస్ బిజెపి రెండు రెండే నన్నారు. గత పది సంవత్సరాల నుండి మద్యం పై ఉన్న దష్టి అభివద్ధిపై లేదన్నారు. ప్రాజెక్టులన్ని కాంగ్రెస్ హయాంలోనే నిర్మాణం చేపట్టినారన్నారు. 108, 102 కాంగ్రెస్ హయాంలోనే ఉన్నాయన్నారు. రుణమాఫీ రెండు లక్షల రూపాయలు ఒకేసారి కాంగ్రెస్ పార్టీ మాఫీ చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, బీసీ సెల్ మాజీ జెడ్పిటిసి గాదె మోహన్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి, రాష్ట్ర కార్యదర్శి పరిదూల యాదయ్య, చెవుల పరిసరాములు, బండి అశోక్, అంజయ్య, రామకష్ణ, ప్రజ్ఞాపురం ముద్దం గట్టయ్య, వంగాల గోవర్ధన్, ఇనుగాల రవీందర్ రెడ్డి, గొట్టె రాజశేఖర్, పాతూరి సుగుణమ్మ, దేవులపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

హస్తం గూటికి రామచంద్రపురం గ్రామ ఉపసర్పంచ్

దేవరుప్పుల, నవంబర్ 13, మనం న్యూస్ : పాలకుర్తి నియోజకవర్గం దేవరుప్పుల మండలం రామచంద్రపురం గ్రామా ఉప సర్పంచ్ కేత్వల రేణుక కొండయ్య పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేస్తామని, రాబోయే ఎన్నికల దశ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గెలుపుకై ఒక సైనికుని లాగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరుప్పుల మండల అధ్యక్షులు పెద్ది కష్ణమూర్తి గౌడ్, రామచంద్రపురం గ్రామ సీనియర్ నాయకులు మల్లయ్య పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్

హనుమకొండ టౌన్, నవంబర్ 13, మనం న్యూస్ : గ్రేటర్ వరంగల్ 65 వ డివిజన్ చింతగట్టు గ్రామానికి చెందిన వివిధ పార్టీల నుండి సుమారు 30 మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలోకి అరూరి రమేష్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరందరికి అరూరి రమేష్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో రాదారపు సమ్మయ్య, కుమారస్వామి, నద్దునూరి రజినీకాంత్, కొండా సోను, నద్దునూరి సంపత్, నద్దునూరి సంజయ్ వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దివ్యా రాణి రాజు నాయక్, ఇంచార్జ్ కర్ణాకర్, నాయకులు సాగర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు

- బిఆర్ఎస్‌తోనే మరింత అభివద్ధి

హనుమకొండ నక్కలగుట్ట, నవంబర్ 13, మనం న్యూస్ : బిఆర్ఎస్ పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గీసుగొండ మండలం హార్జ్య తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో హనుమకొండ లోని వారి నివాసంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తొమ్మిదిన్నరేండ్లలో అభివద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. కాంగ్రెస్, బీజెపి పార్టీలను నమ్మి మోసపోయిన మరికొంత మంది నాయకులు గ్రామాలలో ఉన్నారని వారికి కూడా బిఆర్ఎస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ లకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారు. కాంగ్రెసోళ్లను మాయ మాటలు నమ్మి మోసపోవద్దని రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలిపారు. గ్రామాలల్లో తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్ష నాయకులను వారు పాలిస్తున్న రాష్ట్రాలలో ఏ పథకాలు అమలు చేస్తున్నారో నిలదీయాలన్నారు.

పార్టీలో చేరినవారు :

ఆంగోత్ అశోక్, ఆంగోత్ రాజు, ఆంగోత్ నవీన్, ఆంగోత్ రవి, ఆంగోత్ రాజశేఖర్, ఆంగోత్ జీవన్, ఆంగోత్ అక్షయ్ కుమార్, వంశీ, యాకుబ్, రాజు, మహేందర్, రాజేందర్, ప్రశాంత్, మనోజ్ కుమార్, సతీష్ కుమార్, రాజు, హరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ ఆంగోతు కవిత-మహబూబ్, అధ్యక్షులు వీరన్న, ఉప సర్పంచ్ నర్సింహా, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ జూలూరి లెనిన్ గౌడ్, యూత్ నాయకులు శిరీష శ్రీకాంత్, కోట ప్రమోద్, బోడ హరి, భూక్యా రాజు, భద్రు తదితరులు పాల్గొన్నారు.

పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నాయిని

హనుమకొండ టౌన్, నవంబర్ 13, మనం న్యూస్ : హనుమకొండ 4వ డివిజన్ పెద్దమ్మగడ్డ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మకొండ డానీ, కరుణాకర్ తండ్రి హన్మకొండ సూర్యప్రకాష్ మరణించగా వారి పార్థివదేహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 13, (మనం న్యూస్): కెసిఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని విద్యా శాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గము బిఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ పరిధిలోని హరిపురి కాలనీలో మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పటేల్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గ్రీన్ టవర్స్ అపార్ట్ మెంట్స్ వాసుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవతో గ్రేటర్ హైదరాబాద్ నగరం విశ్వనగరంగా మారుతుందన్నారు. 9 ఏళ్ల కిందట ఎల్బీ నగర్ ప్రాంతం ఎట్లుండెనో, ఇపుడు ఎలా మారిందో చూస్తేనే నగర అభివృద్ధి తెలుస్తుందన్నారు. అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్‌లు, వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి తదితర కార్యక్రమాలతో రానున్న కాలంలో పెరగనున్న జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేపట్టడం జరుగుతుందన్నారు. మెట్రో విస్తరణతో అభివృద్ధి శరవేగంగా జరగనుందని, శివారు ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు మరింతగా మెరుగు పడతాయన్నారు. ఒక ప్రత్యేక విజన్‌తో గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు శివారు మునిసిపాలిటీలు, కార్పొరేషన్ల అభివృద్ధికి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని, రానున్న 50 ఏళ్ల కాలానికి, పెరిగే జనాభాను దృష్టిలో పెట్టుకొని ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. పనిచేసి మీ ముందుకు వచ్చాను. ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయనంద్ గుప్తా, ఆయాచితం శ్రీధర్, నియోజక వర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్, రామాచారి, శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు ఊర్మిళ రెడ్డి, శేఖర్, గ్రీన్ టవర్స్ అసోసియేషన్ వాసులు ప్రవీణ, అరుణ, వెంకట్ రెడ్డి, వేణు, వినోద్, లక్ష్మీ, పటేల్ నిఖిల్ రెడ్డి, మధు, రాములు, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో భారీగా చేరుతున్న మీర్‌పేట్ కార్పొరేషన్ నేతలు

- జిల్లెలగూడలో కండువాలు కప్పుకున్న యువకులు
- మహేశ్వరంలో అందెల శ్రీరాములుకు పెరుగుతున్న మద్దతు

ఎల్బీనగర్, నవంబర్ 13, (మనం న్యూస్): మొన్న బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, రంగారెడ్డి జిల్లా కురుమ సంఘ అధ్యక్షులు సిద్దాల దశరథ్ తన అనుయాయులతో బీజేపీలో చేరారు. నేడు బీఆర్ఎస్ మీర్పేట్ యూత్ వింగ్ మాజీ జనరల్ సెక్రటరీ బొంతపల్లి ఉదయ్ కుమార్ సహా పలువురు యువకులు కాషాయం కండువాలు కప్పుకున్నారు. జిల్లెలగూడలో సిద్దాల దశరథ్ ఆధ్వర్యంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. ఇప్పటికే మీర్పేట్ కార్పొరేషన్ పలు డివిజన్ల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. అందెల శ్రీరాములు గెలుపు కోరుతూ. బీఆర్ఎస్, కాంగ్రెస్ నుంచి రోజురోజుకూ మద్దతు పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ జీఎస్ సోమేశ్వర్ సహా బీజేపీ, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల నిధులు కేంద్రానివే

- తండాలను పంచాయతీలుగా మార్చి ఏం అభివృద్ధి చేశారు.?
- గిరిజన బంధు కోసం బీఆర్ఎస్ నేతలను
- నిలదీయండి
- పల్లెలకు నిధులు ఇవ్వలేని దుస్థితిలో కేసీఆర్ సర్కార్
- మహేశ్వరం మండలంలో కొనసాగుతున్న అందెల ప్రచారం

ఎల్బీనగర్, నవంబర్ 13, (మనం న్యూస్): తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి ఏం అభివృద్ధి చేశారో మంత్రి సబితమ్మ చెప్పాలని డిమాండ్ చేశారు మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. ఇవాళ మహేశ్వరం మండలం రామచంద్రగూడ, పెండ్యాల, కల్వకోల్, దుబ్చర్ల, సుభాన్ పూర్, జన్లాగూడ, కోళ్లపడకల్, పోరండ్ల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు అందెల శ్రీరాములు సహా బీజేపీ నేతలు. ఈ సందర్భంగా శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ గ్రామాలకు ఇచ్చే నిధులన్నీ కేంద్రం ఇచ్చే 14, 15 ఫైనాన్స్ కమిషన్ నిధులు తప్పా తెలంగాణ సర్కార్ నుంచి వచ్చిన నిధుల ఏమీ లేవన్నారు. కేంద్రం ఏమీ నిధులు ఇచ్చిందో లెక్క చెప్పే దమ్ముంది మాకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏన్ని నిధులు ఇచ్చిందో చెప్పే దమ్ము మంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఉందా అని ప్రశ్నించారు అందెల శ్రీరాములు యాదవ్. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, జీఎస్ సుదర్శన్ రెడ్డి, బీజేవైఎం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యాదీష్, మండల అధ్యక్షులు మాధవచారి, ప్రజాప్రతినిధులు చంద్రయ్య గౌడ్, రఘుపతి గౌడ్, శ్రీశైలం గౌడ్, మనోహర్, శంకర్, శ్రీరాములు, కుండె వెంకటేశ్, శ్రీనివాస్ సహా బీజేపీ, బీజేవైఎం అధ్యక్షులు శ్రవణ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థన నిర్వహించిన దేప భాస్కర్ రెడ్డి

ఎల్బీనగర్, నవంబర్ 13, (మనం న్యూస్): మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చేన్న లక్ష్మారెడ్డికి మద్దతుగా మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని చేతి గుర్తుపై ఓటు వేసి కిచ్చన్న లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రార్థనలు నిర్వహించిన మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్ రెడ్డి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుమారుడు అభిషేక్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆకుల అరవింద్, గట్ల రవీంద్ర, ఇమ్రాన్ అలీ, శేఖర్ ముదిరాజ్, పగడాల శ్రీశైలం, సంతోష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కొలనులో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ మునక

- అభ్యర్థి వైఖరితో నైరాశ్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు

కుత్బుల్లాపూర్, నవంబర్ 13, (మనం న్యూస్): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తంగా మారుతుంది. ఇక్కడ ప్రధానంగా మూడు పార్టీల మధ్య పోరు జరుగుతుంది. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అభ్యర్థుల మధ్య పోరు జరుగుతుంది. అయితే అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా ఉంది కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి పరిస్థితి. రాష్ట్ర మొత్తం మీద కాంగ్రెస్ హవా కొనసాగుతుండగా ఇక్కడ మాత్రం అందుకు విరుద్ధంగా ఉంది పరిస్థితి. అందుకు ప్రధాన కారణం ఇక్కడ టికెట్ దక్కించుకున్న అభ్యర్థి వైఖరే కారణం అంటున్నారు ఆ పార్టీ కార్యకర్తలు. కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా టికెట్ దక్కించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి కార్యకర్తలు, కిందిస్థాయి నేతలతో సరిగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.పైగా ప్రచారం సైతం అంతంత మాత్రంగానే జరుగుతుంది. ఎన్నికలవేళ ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ అభ్యర్థి నిమ్మకు నీరెత్తినట్టు ఉంటున్నట్లు పార్టీ కార్యకర్తలు గుసగుసలాడుకుంటున్నారు. కొలన్ హన్మంత్ రెడ్డి వైఖరిలో మార్పు రాకపోతే ఇక్కడ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి మాత్రం రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందని, తన గెలుపును ఎవరు అడ్డుకోలేరని సన్నిహితుల వద్ద పేర్కొంటున్నట్టు తెలుస్తోంది. దీంతో ఆయన వ్యవహార శైలిపై కార్యకర్తలు ఆందోళన చెందుతున్నారు. తాను అప్పుడే ఎమ్మెల్యే అయిపోయినట్లు బిల్డప్ ఇస్తూ అహంభవానికి పోతున్నారని, తన వద్దకెళ్లిన కార్యకర్తలను సైతం పట్టించుకోవడంలేదని, కనీసం పలకరించడం లేదని చాలామంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో అధికార బీఆర్ఎస్ పార్టీ నుంచి ప్రస్తుత శాసనసభ్యులు కేపీ వివేకానంద్ పోటీ చేస్తుండగా, బిజెపి నుంచి మాజీ శాసనసభ్యులు కూల శ్రీశైలం గౌడ్ పోటీ పడుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ టికెట్ దక్కించుకున్న కొలన్ హన్మంత్ రెడ్డి అసలు పోటీలో ఉన్నారా లేదా అని ప్రజలు వాపోతున్నారు. కనీసం ప్రచారం నిర్వహించకుండా, తన వద్దకు వెళ్లిన వారిని పలకరించకుండా ఆయన ఏవిదంగా గెలుస్తారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కుత్బుల్లాపూర్‌లో మరో అభ్యర్థికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చి ఉంటే గెలిచి ఉండేదనే అభిప్రాయాలు సర్వత్ర వ్యక్తం అవుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ సరైన అభ్యర్థికి టికెట్ కేటాయించిన కారణంగా నష్టపోయే అవకాశం ఉందంటున్నారు. తానే ఎమ్మెల్యేగా గెలుస్తున్నానని ఊహల్లో తేలియాడుతూ ఎన్నికల ప్రచారాన్ని పట్టించుకోకుండా అహంభావానికి పోతున్న హనుమంత రెడ్డి వైఖరి కారణంగా గెలిచే సీటును కోల్పోయే అవకాశం ఉందంటున్నారు. దశాబ్ద కాలం తర్వాత తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్కు రాష్ట్రంలో సానుకూల పవనాలు వీస్తుండగా కుత్బుల్లాపూర్‌లో మాత్రం వ్యతిరేక పవనాలు ఇస్తున్నాయని ప్రచారం సర్వత్ర వినిపిస్తోందని అంటున్నారు ఆ పార్టీ కార్యకర్తలే. ఫలితంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నామమాత్రపు పోటీకి దిగుతోందంటున్నారు. ఇటీవల నిర్వహించిన నామినేషన్ ర్యాలీలోనూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి,. బిజెపి అభ్యర్థి మంది మార్బలంతో అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేయగా, హనుమంత రెడ్డి మాత్రం నామమాత్రంగా నామినేషన్ దాఖలు చేయడం మారింది. మరోవైపు మరోచోట జరిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ ర్యాలీకి సంబంధించిన ఫోటోలను ఇక్కడ జరిగినట్లు వాట్సప్‌లో పోస్ట్ చేయడం సైతం వివాదాస్పదమైంది. ప్రజలకు అందుబాటులో ఉండక, కార్యకర్తలకు అందుబాటులో ఉండని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే భవిష్యత్తు అంతా అందాకారమేనని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇంతటి విషమస్థితిలోనూ ప్రజల్లోకి రాని ఆయన రేపు గెలిస్తే ఏమి వరగబెడతారని చర్చ జరుగుతుంది. ఏది ఏమైనా బంగారు పళ్లెంలో తీసుకొచ్చిన సీటును సరైన క్యాండిడేట్‌కు ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీ నష్టపోయే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ఫలితంగా కాంగ్రెస్ పార్టీ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కొలనులో మునిగిపోనుందని పలువురు చలోక్తులు విసురుకుంటున్నారు. కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా కళ్ళు తెరవకపోతే కుదువులాపూర్లో కాంగ్రెస్ కనుమరు కావడం ఖాయమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు.

ప్రచారము అంతంతే....

ఇక ప్రచారానికి విషయంకొస్తే నియోజకవర్గం పరిధిలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి అంతంతమాత్రంగానే కనపడుతుంది. ఓవైపు విపక్ష పార్టీ అభ్యర్థులు కాలనీలు బస్తీలను చుట్టూతూ ఇంటింటికి తిరిగి తనని గెలిపించాలని కోరుతుండగా అందుకు విరుద్ధంగా ఉదయం 10 గంటల వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన కార్యాలయాన్ని దాటి బయటికి వెళ్లడం లేదని కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభ్యర్థి వ్యవహార శైలి ఈ విధంగా ఉంటే భవిష్యత్తులో తమ రాజకీయ మనుగుడా ఎలా ఉండబోతదో అని ఆందోళన ఆ పార్టీ నేతల్లోసర్వత్ర వ్యక్తం అవుతుంది.

కాంగ్రెస్ గూటికి సర్పంచ్

- కండువా కప్పి ఆహ్వానించిన బొయ్యని మనోహర్ రెడ్డి

కోటపల్లి, నవంబర్ 13, (మనం న్యూస్): కోటపల్లి మండలంలో బిఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండల కేంద్రానికి చెందిన సర్పంచ్ నక్కల విజయలక్ష్మి తోపాటు ఉప సర్పంచ్ రియాజుద్దీన్ వార్డ్ మెంబర్లు మాజీ మత్స్యశాఖ చైర్మన్ నక్కల బందయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మరి శివానందం తోపాటు పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తాండూర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుయ్యని మనోహర్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వస్తుందని, సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారు కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరారని, పార్టీ మ్యానిఫెస్టోని గ్రామంలోని ప్రజలందరి దృష్టికి తీసుకొని వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా కోటపల్లి గ్రామ సర్పంచ్ నక్కల విజయలక్ష్మి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో ఇమడలేక కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీలో ఎన్నో అవమానాలకు మమ్మల్ని మా కార్యకర్తలను గురి చేశార అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున రోడ్ షో నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మరోసారి ఆశీర్వదించండి

- తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

కోటపల్లి, నవంబర్ 13, (మనం న్యూస్): మరొక్కసారి ఆశీర్వదిస్తే ఇంతకంటే ఎక్కువ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందిస్తానని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. శనివారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా కోటపల్లి మండల కేంద్రంతోపాటు లింగంపల్లి, అన్న సాగర్, బుగ్గపురం, ఇందోల్, ఓగులాపురం, తదితర గ్రామాలలోపర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నిర్దేశించి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో తాండూర్ నియోజకవర్గ ప్రజల మద్దతుతో బంపర్ మెజారిటీతో గెలుస్తున్నానని స్పష్టం చేశారు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యమని ఇప్పటివరకు ఎవరు చేయలేని నిధులు తెచ్చి రాష్ట్రంలోనే రికార్డు సృష్టించానని తెలిపారు. కోట్ల నిధులతో తాండ్రు పట్టణంతో పాటు ప్రతి పల్లె రూపురేఖలు మార్చిన ఘనత తనకే దక్కుతుందన్నారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోరుతూ సంచల మేనిఫెస్టోను విడుదల చేశారని పేర్కొన్నారు మేనిఫెస్టోలో ఉన్న అంశాలను ప్రజలకు చదివి వివరించారు. తాండూర్ కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయిందని అభ్యర్థుల యొక్క ఎక్కడి నుంచో తీసుకొచ్చారన్నారు ఇంతవరకు ఒక్క సేవా కార్యం క్రమం చేయనోడు ఊరు పేరు తెలియనోడు ఏ అభివృద్ధి చేస్తాడు అని అన్నారు. ఇప్పటికైనా ఇంటోడిటోడే బయటోడు బయటోడిని గుర్తు పెట్టుకోవాలని ప్రజలకు సూచించాడు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వలన పేద ప్రజలకు ఎంతో లబ్ధి చేకూరుతుందని రాష్ట్రాన్ని సుభిక్షంగా ఉంచడం కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమన్నారు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తప్పకుండా ఏదో ఒకటి అందుతుందన్నారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు అన్నారు. టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు భారీ జన సందోహం పాల్గొన్నారు.

ఆనంద్ అన్న గెలుపులో కరీంపూర్ ప్రజలంతా ముందుంటాం

కోటపల్లి, నవంబర్ 13, (మనం న్యూస్): బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ కు మద్దతుగా ఈరోజు ఇంటింటి ప్రచారంలో భాగంగా కరీంపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కరీంపూర్ సర్పంచ్ సుందరి అనిల్ ఆధ్వర్యంలో కరీంపూర్ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. గ్రామస్తులు అందరం కారు గుర్తుకే ఓటేసి డాక్టర్ మెతుకు ఆనంద్ ని మళ్లీ రెండోసారి ఎమ్మెల్యే గా గెలిపించేంతవరకు నిద్రపోమని కార్యకర్తలు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రెసిడెంట్ సాదత్, గ్రామ పెద్దలు పార్టీ సీనియర్, నాయకులు, టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తనిఖీల్లో నిర్లక్ష్యం వహించొద్దు

- డీటీసీ ఆడిషనల్ ఎస్పీ మురళీధర్
- కొత్లాపూర్ చెక్ పోస్టు సందర్శన

వికారాబాద్, నవంబర్ 13, (మనం ప్రతినిధి): ఎన్నికల్లో భాగంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద తనిఖీలలో నిర్లక్ష్యం వహించరాదని జిల్లా డీటీసీ అడిషనల్ ఎస్పీ మురళీధర్ అన్నారు. సోమవారం తాండూరు మండలం కొత్లాపూర్ చెక్ పోస్టును ఆయన సందర్శించారు. కరణ్ కోట్ పోలీసులతో కలిసి తనిఖీలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మురళీధర్ మాట్లాడుతూ చెక్ పోస్టు వద్ద తనిఖీలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మద్యం, డబ్బులు, మత్తు పదర్థాలు, బంగారం, వెండి వస్తువులు తరలించకుండా జాగ్రత్త వహరించాలన్నారు. నిర్లక్ష్యం ప్రదర్శించకుండా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరణ్ కోట్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, రెవెన్యూ, ఎక్సైజ్ శాఖల అధికారులు ఉన్నారు.

మైనార్టీల సంక్షేమానికి కెసీఆర్ పెద్దపీట : హోంమంత్రి

కోస్గి. నవంబర్ 13, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మైనార్టీల సంక్షేమానికి కృషి చేసిన ఘనత సీఎం కెసీఆర్‌కె దక్కుతుందని హోం మంత్రి మహాముద్ అలీ అన్నారు. సోమవారం కోస్గి పట్టణంలో మైనార్టీ సోదరులు ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.3వ సారి సీఎం గా,2వ సారి ఎమ్మెల్యేగా పట్నం నరేందర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేసారు. కార్యక్రమంలో మంత్రి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడలేని విధంగా 36 కోట్లతో మైనార్టీ స్కూల్‌లను అభివృద్ధి చేయడం జరిగింది. కాబట్టి మన పట్నం నరేందర్ రెడ్డి ఓటు వేసి గెలిపించుకోవాలని కోరారు.

సంక్షేమానికే పెద్దపీట వేసిందే కాంగ్రెస్

- రేవంత్

కోస్గి, నవంబర్ 13, (మనం న్యూస్): కోస్గి పట్టణంలో పర్యటించిన రేవంత్ రెడ్డి రోడ్ షోలో మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గనికి రెండేళ్లలో కృష్ణ జలాలు తెచ్చి లక్షన్నర ఎకరాలకు సాగు నీరు ఇస్తా అని కెటిఆర్ అన్నారు. ఈ ఐదేళ్లలో కొడంగల్‌కు కృష్ణ నీళ్లు, రైల్వే లైన్లు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు వచ్చాయా? అని రేవంత్ ప్రశ్నించాడు. కెసీఆర్ 9ఏళ్లల పాలనలో బెల్టు షాప్‌లు పుష్కలంగా వచ్చాయని చేసారు. మరియు మీరు నాటిన మొక్క వృక్షమై లక్షలాది మందికి ఆదర్శమైంది. బై బై కెసిఆర్ అనే నినాదలతో కోస్గి శివాజీచౌక్ దద్దరిలింది

ఇబ్రహీంపట్నంలో రేపు జరుగనున్న సీఎం బహిరంగసభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి, మార్కెట్ చైర్మెన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపిపిలు కృపేష్, నర్మద తదితరులు.

- ఎల్బీనగర్ నవంబర్ 13(మనం న్యూస్)

కరువు అంతం..... నా పంతం.....!

- మోత్కూర్, శాలిగౌరారం భూములకు సాగు నీరు అందిస్తాం
- ఇప్పటికే బిఆర్ఎస్ ప్రభుత్వం కాళేశ్వర జాలలతో సస్యశ్యామలం చేసింది
- తుంగతుర్తి వంద పడకల ఆసుపత్రితో కార్పోరేట్ వైద్య సేవలు
- స్వలాభం కోసం.... స్వార్థంతో పార్టీ మారుతున్న వైనం
- హ్యాట్రిక్ విజయాన్ని అందిస్తే సెగ్మెంట్‌లో అద్భుతాలు సృష్టిస్తాం
- భస్వాపురం ప్రాజెక్ట్‌తో సెగ్మెంట్‌లో 50 వేల ఎకరాల అధనపు సేధ్యం
- గడిచిన తొమ్మిదిన్నర సం. లలో సంక్షేమం, అభివృద్ధికి రూ. 6వేల కోట్లు
- మనం..... ప్రతినిధితో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్

సూర్యాపేట, నవంబర్ 13, (మనం ప్రతినిధి): తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు గత 60 సం. లుగా పడుతున్న హరిగోసను తెలంగాణ రాష్ట్ర ఏర్పడగానే మొట్టమొదటి సారిగా 2014లో ఈ నియోజకవర్గ ప్రజలు తనను గెలిపించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ చోరువతో కరువు ప్రాంతమైన తుంగతుర్తిని నేడు పచ్చని పంటపోలాలతో కరువును అంతం చేశామని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి కిషోర్‌కూమార్ అన్నారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మనం ప్రతినిధితో ప్రత్యేకంగా ముచ్చటించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మాట్లాడారు. హత్య రాజకీయాలతో అట్టుడికిన నేలలో నేడు ప్రశాంతమైన వాతవరణంలో కరువు దరిదాపుల్లోకి రాకుండా ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన కాళేశ్వర జలాలతో బీడు భూములను పంట పోలాలుగా మార్చామని గుర్తు చేశారు. దీంతో సాగు విస్తీర్ణం పెరిగి అన్నదాతలు ఆర్థికంగా స్థిరపడ్డారని చెప్పుకుంటువచ్చారు. అంతేకాకుండా అభివృద్ధి సంక్షేమం పేరుతో సెగ్మెంట్‌లో తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రూ. 1955.71 కోట్ల అభివృద్ధి పనులు సంక్షేమం ద్వారా రూ. 3446.96 కోట్లు తీసుకువచ్చామని వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళిత బంధు పథకం అమలులో నా నియోజకవర్గంలోని తిరుమలగిరి మండలాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడంతో 2407 మంది దళిత కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కునేలా చేశామని పేర్కొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంలో రూ. 44 కోట్లతో వంద పడకల ఆసుపత్రి పూర్తికాగానే ప్రజలకు కార్పోరేట్ తరహ వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో భస్వాపురం నుండి భూనాది కాలువల ద్వారా మోత్కూర్, శాలిగౌరారం మండలంలోని పెద్ద చెరువుకు నీరు అందించడంతో బీడు భూములు పచ్చని పంట పోలాలుగా మారేలా చేయడమే తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ రెండు మండలాలతో పాటు దేవాదుల ఎత్తిపోతల నుండి గోదావరి జలాలతో తిరుమలగిరి, తొండ, తాటి పాముల, నందాపురం, అంనంతారం ఇలా మూడు మండలాలు కలిపి సూమారు 50 వేల ఎకరాలు సాగు విస్తీర్ణం పెరుగుతుందన్నారు.

రూ. 40 కోట్లతో మోత్కూర్, తిరులమగిరి పట్టణాల అభివృద్ధి

నియోజకవర్గంలోని నూతనంగా ఏర్పాటు అయిన మోత్కూర్, తిరుమలగిరి మున్సిపాలిటీలకు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్ కింద కేసిఆర్, కేటిఆర్ హామీలతో రూ. 40 కోట్ల నిధులను ఇప్పటికే కేటాయింపు జరిగిందని, దీంతో రెండు మున్సిపాలిటీ పట్టణాలలో నెలకొన్న సమస్యలతో పాటు మౌళిక వసతులు కల్పించి ఎలాంటి సమస్యలు లేకుండా యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేస్తామని ప్రజలకు హామి ఇచ్చారు.

స్వలాభం కోసం పార్టీని వీడుతున్న నాయకులకు ప్రజలే బుద్ధి చెబుతారు

పార్టీలోని కొంతమంది నాయకులు తమ స్వాలాభ కాంక్షతోనే సొంత పార్టీ నుండి ఇతర పార్టీలకు మారుతున్నవారికి ప్రజలే బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే అభ్యర్థి గాదరి విమర్శించారు. ఇతర పార్టీలు పదవులు, డబ్బు, ఇతర ఆశలు చూపడంతోనే నాయకులు కొందరు పార్టీని వీడుతున్నారని, రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక మేజార్టీతో విజయం సాధించి గులాబి జెండ ఎగరడం ఖాయమని జోస్యం చెప్పారు. ప్రజల బలం, ఆశీర్వాదంతోనే గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు.

సెగ్మెంట్‌లో దళితుందరికి దళితబంధును అందిస్తాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన దళితబంధు పథకం తుంగతుర్తి నియోజకవర్గ దళితకుటుంబాలన్నింటికి అందిస్తామని, స్వయంగా ముఖ్యమంత్రి కేసిఆర్ తిరుమలగిరి ఎన్నికల ప్రచార సభలో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. దీనిలో భాగంగానే ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటిగా సెగ్మెంట్‌లోని ఉన్న సూమారు 15వేల దళిత కుటుంబాలకు వెంటనే లబ్ధి చేకూరుస్తామన్నారు.

హ్యాట్రిక్ విజయం అందిస్తే అద్భుతాలు సృష్టిస్తాం

నియోజకవర్గ ప్రజలు తనను మూడవసారి ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే ఇంకా నియోజకవర్గంలో మరిన్ని అద్భుతాలు సృష్టించి సెగ్మెంట్ ప్రజల రుణం తీర్చుకుంటామని గాదరి కిషోర్‌కూమార్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రంలోనే సెగ్మెంట్‌ను ప్రథమ స్థానంలో నిలబెడతానని, ప్రజలకు ఇచ్చిన హామీల తోపాటు అధనంగా విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు కృషి చేస్తామనిప్రజలకు హామి ఇచ్చారు.

నేటి నుండి కార్తీకమాసం పూజలు ప్రారంభం

- కార్తీక శోభను సంతరించుకున్న శివాలయాలు

హుజూర్‌నగర్, నవంబర్ 13, (మనం న్యూస్): పవిత్ర కార్తీక మాస పూజ కార్యక్రమాలు నేటి నుండి ప్రారంభ కానున్నాయి. కార్తీక మాసం తొలి రోజు నుండి ప్రతిరోజు భక్తులు తెల్లవారుజామున దర్శించుకుని ఆలయాల్లో దీపారాధన చేసి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తారు. శివాలయాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా దేవదాయ శాఖ, ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్ని ఏర్పాటు చేశారు. పట్టణంలోని శ్రీపార్వతి భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో కార్తీక మాసంలో ప్రతిరోజు ఉత్సవ మూర్తికి పంచామృతాలతో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అర్చనలు, గణపతి పూజ, రుద్రాభిషేకాలు, హోమాలు, గోపూజలు వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. కార్తీక మాసం ప్రారంభం మొదటి రోజు 14నమంగళవారం శివాలయంలో గణపతిపూజ, గోపూజ, అభిషేకాలు, 17న శుక్రవారం నాగుల చవితి, 20న సోమవారం ఏకదశ రుద్రాభిషేకాలు, 23న గురువారం కోటిదీపోత్సవ పూజలు, 27సోమవారం ఏకదశ రుద్రాభిషేకాలు, డిసెంబర్1 శుక్రవారం లక్ష కుంకుమార్చన పూజలు,4న సోమవారం రుద్రాభిషేకాలు, 8న శుక్రవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు, 11సోమవారం మాస శివరాత్రి సహస్ర లింగార్చన పూజలు, 13బుధవారం శివపార్వతుల కల్యాణం, 14 గురువారం స్వామివార్ల ఊరేగింపు, 16నశనివారం పవలింపు సేవ, 18న సోమవారం అభిషేకాలు, ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఒ గుజ్జుల కొండారెడ్డి, ఆలయ కమిటీ చైర్మణ్ బెల్లంకొండ అమర్, ధర్మకర్తలు శ్రీనివాస చారి, శీలం సైదులు, పెద్ది పుష్ప, బొప్పని రాము, అర్చకులు రవిశర్మ తెలిపారు.

ప్రజా అభిమానాన్ని చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు

- మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చా
- ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు

హుజూర్‌నగర్, నవంబర్ 13, (మనం న్యూస్): నేను ఎన్నికల నుండి తప్పుకుని కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు ఇస్తున్నానని సోషల్ మీడియా ద్వారా చేస్తున్న దుష్పచారాన్ని ప్రజలు నమ్మవద్దని నాపై ప్రజలు చూపిస్తున్న అభిమానాన్ని చూసి ఓర్వలేకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఓజో ఫౌండేషన్ చైర్మన్, ఎమ్మెల్యే అభ్యర్థి పిల్లుట్ల రఘు అన్నారు. పట్టణంలోని పార్టీ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 3సంవత్సరాలుగా ఓజో ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నానని నిరుపేదలకు ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందులకు ఉచితంగా శిక్షణ ఇప్పించడం, గుడి-బడులకు ఆర్థిక సహాయం అందిస్తూ అన్ని వర్గాల ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్నానన్నారు. సమాజంలో మార్పు కోసమే రాజకీయాల్లోకి వచ్చానని సింహం గుర్తుపై ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒంటరిగా పోటీ చేస్తున్న తనపై కొంతమంది రాజకీయ ఉద్దండులు వారి అనుచరులతో నేను పోటీ నుండి తప్పుకుని వారి మద్దతు ఇస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని హుజూర్‌నగర్‌లో నేను ఎమ్మెల్యేగా 100శాతం గెలుస్తానని నిత్యం ప్రజల మధ్యే ఉండి వారి సమస్యలను తీర్చి అభివృద్ధి చేస్తానన్నారు. నాపై ఆరోపణలు చేసే వారికి రాజకీయ సన్యాసం తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో ఓజో ఫౌండేషన్ నియోజకవర్గ ఇంఛార్జ్ కుక్కల వెంకన్న, ఓజో ఫౌండేషన్ సభ్యులు, అనుచరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ అభ్యర్థి మల్లు లక్ష్మీని గెలిపించండి

- సీపీఐ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

గరిడేపల్లి, నవంబర్ 13, (మనం న్యూస్): నిత్యం ప్రజా సమస్యలపై పోరాడుతున్న హుజూర్‌నగర్ నియోజకవర్గ, సీపీఐ అభ్యర్థి మల్లు లక్ష్మీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కార్పొరేట్ రాజకీయాలు నడుపుతున్న బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రజలకిచ్చిన హమీలు అమలు చేసే పార్టీలు కావన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే చట్ట సభలలోకి పార్టీ సీపీఐ పార్టీ అభ్యర్థులను పంపించాలన్నారు. డబ్బులతో ఓట్లను కొనుగోలు చేసే పార్టీలను నమ్మకుండా ప్రజా ఉద్యమాల సారధులైన మల్లు లక్ష్మీని గెలపించాలని కోరారు. శాసనసభలో కమ్యూనిస్టులు లేకపోవడం మూలంగా కార్మికుల, ఉద్యోగ, నిరుద్యోగ యువతి కార్మికుల, యువకుల, విద్యార్థుల చేతి వృత్తిదారుల దళిత, గిరిజన, మైనార్టీల సమస్యల చర్చకు రావడం లేదన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్, మాజీ సర్పంచ్ రాసముల రామస్వామి, దోసపాటి భిక్షం, అంబటి భిక్షం, శ్రీనివాస్, మట్టయ్య, మైబలి, సోమయ్య, వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నన్ను ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తా

- మునుగోడు గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తాం
- పలు గ్రామాలలో ప్రచారం జోరు
- బిజెపి అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి

మునుగోడు, నవంబర్ 13, (మనం న్యూస్): మునుగోడు మండలంలోని పలు గ్రామాలలో బిజెపి అభ్యర్థి చల్లమల్ల కృష్ణారెడ్డి శనివారం రోజున వాడ వాడ తిరుగుతూ ఇంటింటా ప్రచారం చేశారు. ప్రచారంలో భాగంగా బిజెపి కార్యకర్తలు నాయకులు డప్పు సప్పులతో మహిళలు కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ కు ఓటు వేస్తే శూన్యమే వివిధ పార్టీల నాయకులు రంగులు మార్చే ఊసరవెల్లులు. తెలంగాణ అభివృద్ధిని తుంగలో తొక్కారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారు. ఓట్ల కోసం కోట్లు ఖర్చు పెడుతున్నారు. కానీ అభివృద్ధి మాత్రం శూన్యం. నన్ను ఆశీర్వదిస్తే మునుగోడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా ప్రతి కార్యకర్తకు కుటుంబానికి అండగా ఉంటా నరేంద్ర మోడీ ప్రజల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారు. తెలంగాణలో బిజెపి ప్రభుత్వం వస్తే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, సూరిగి నరసింహ గౌడ్, పలు గ్రామాల ప్రజలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అన్న పూజ అలంకరణలో మహాదేవుడు

భువనగిరి, నవంబర్ 13, (మనం న్యూస్): భువనగిరి పట్టణంలోని శ్రీ పచ్చలకట్ట సోమేశ్వర ఆలయంలో సోమవారం నాడు స్వామివారికి మాస పూజను పురస్కరించుకొని అన్న పూజా అలంకరణ నిర్వహించడం జరిగింది. ఉదయాన్నే ఆ మహా దేవుని శివలింగానికి ఆలయ చైర్మన్ కాలేరు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అభిషేకాలు నిర్వహించి అర్చనాధి కార్యక్రమాలు నిర్వహించారు. శివలింగాన్ని దద్దోజనంతో అన్న పూజ అలంకరణ గావించి పూలు, పండ్లు అలంకరించి నైవేద్యం సమర్పించడం జరిగింది. ప్రాచీనమైన ఎంతో విశిష్టత కలిగిన శివలింగాన్ని ప్రతిరోజు, సోమవారము అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు. అనంతరం ఆలయ చైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

నల్గొండ జిల్లాలో ఎన్నికల వేళ అధికమైన జంపు జిలానీలు

- ఏ నాయకుడు ఏ పార్టీలో ఉంటాడో తెలియని పరిస్థితి
- ఓటర్లను ప్రసన్నా చేసుకునేందుకు నాయకుల ప్రయత్నాలు
- ఊరు వాడల్లో ఎన్నికల జోరు, కులాల వారీగా దావతులు
- ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ప్రచారాలు
- నామినేషన్లు విత్ డ్రా చేసుకోమని ఇండిపెండెంట్ ఒత్తిడి

నల్గొండ, నవంబర్ 13, (మనం ప్రతినిధి) : అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది జంపు జినాలీల సంఖ్య అధికమవుతుంది. ఈనెల మూడవ తేదీ నుండి పదవ తేదీ వరకు నామినేషన్ల పర్వం కొనసాగింది. నల్గొండ జిల్లాలో నల్గొండ,మునుగోడు, నకిరేకల్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. ఈ నియోజకవర్గాల్లో పదవ తేదీన నామినేషన్ ఘట్టం ముగిసింది ఈనెల 13వ తేదీ వరకు నామినేషన్ల పరిశీలన,15 తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉన్నది. కొన్ని నియోజకవర్గాల్లో టికెట్లు రానివారు, అసమ్మతి నేతలు ఇండిపెండెంట్గా నామినేషన్లు దాఖలు చేశారు.

అధికమైన జంపు జిలానీలు

ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జంపు జిలానిన సంఖ్య అధికమవుతూ వస్తున్నది. ఏ పార్టీ నాయకుడు ఏ పార్టీలో ఉన్నాడో లేడో తెలియని పరిస్థితి ఏర్పడింది. నల్గొండ నియోజకవర్గంలో మాత్రం కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. బి ఆర్ఎస్ పార్టీకి చెందిన ఎనిమిది మంది కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ నుండి ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. తిప్పర్తి మండలానికి చెందిన జెడ్పిటిసి పాశం రామ్ రెడ్డి, తిప్పర్తి ఎంపీపీ నాగులవంచ విజయలక్ష్మితో పాటు తిప్పర్తి మండల కేంద్ర సర్పంచ్ రొట్టెల రమేష్ గౌడ్ ఇంకా అదే మండలానికి చెందినది మంది సర్పంచ్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. నల్గొండ ఉన్న ఒకే ఒక మున్సిపల్ ఎంఐఎం కౌన్సిలర్ కొమ్ము శంకర్ బీఆర్ఎస్‌లో చేరారు. బిజెపికి కౌన్సిలర్ చెందిన గుర్రం ధనలక్ష్మి వెంకన్న కూడా బిఆర్ఎస్‌లో చేరారు. మునుగోడు నియోజకవర్గం లో కూడా రాజకీయం రసవత్తరంగా మారింది. మునుగోడు తాజా మాజీ ఎమ్మెల్యే కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వైఖరి నచ్చాక చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మునుగోడు జెడ్పిటిసి నారా బోయిన రవి ముదిరాజ్ దంపతులు. నాంపల్లి జెడ్పిటిసి ఏవీ రెడ్డి, నారాయణపురం ఎంపీపీ లతోపాటు ఇతర ఇతర కార్యకర్తలు కూడా బిఆర్ఎస్ పార్టీని వదిలి కాంగ్రెస్లో చేరారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన పాల్వాయి స్రవంతి ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేసి కేటీఆర్ సమక్షంలో బి.ఆర్.ఎస్‌లో చేరారు. దేవరకొండ నియోజకవర్గంలో కూడా వలసలు అటు ఇటు కొనసాగుతూ ఉన్నాయి. టిడిపి పార్టీ నుండి వచ్చిన బిలియా నాయకుడా కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. దేవరకొండ మున్సిపల్ చైర్మన్ నరసింహ కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కూడా గ్రామస్థాయి నాయకులు సర్పంచ్లు ఎంపీటీసీలు కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్లోకి, బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి వెళుతూ వస్తున్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కూడా కూడా రాజకీయాలు రసవత్తరంగా మారాయి. కాంగ్రెస్ నుండి బిఎల్ఆర్ సిపిఎం నుండి జూలకంటి రంగారెడ్డి, టిఆర్ఎస్ నుండి నల్లబోతు భాస్కర్ రావుల పోటీ చేస్తున్నాడుగా మారాయి. నకిరేకల్ నియోజకవర్గంలో కూడా టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య వైఖరి నచ్చాక చాలామంది పార్టీని వీడుతున్నారు. చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి నకిరేకల్ ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు నాతో పాటు మరి కొంతమంది ఇటీవలే కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ విధంగా నల్గొండ జిల్లా రాజకీయాలు వేడెక్కినాయి.

జోరుగా దావత్లు,,డబ్బులు పంపిణీ

ఎన్నికలు సమీపిస్తూ ఉండడంతో పట్టణ కేంద్రాల్లో గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొని ఉన్నది. ప్రచారానికి గూడ రాజకీయ పార్టీలకు చాలా మంది కావాల్సి వస్తున్నది. ప్రచారానికి వెళ్తే మహిళకు ఒకరోజు మూడు పూటలు భోజనం పెట్టి 300 రూపాయలు ఇస్తున్నారు. పురుషులు ఒకరోజు ప్రజరానికి వెళ్తే 500 రూపాయలు ఇచ్చి మూడు పూటల భోజనం పెడుతున్నారు. దీంతో చాలామంది తమ సొంత పనులు వదిలిపెట్టుకొని ప్రచారంలోనే జెండాలు పట్టుకొని తిరుగుతున్నారు. డప్పు కళాకారులు కూడా రాజకీయపార్టీలప్రచారంలోనివారణ అవుతూ తిరుగుతూ ఉన్నారు.

కులాల వారిగా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు

కులాలవారీగా ఓటాలను ప్రసన్నం చేసుకునేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు అనేక ప్రయత్నాలు చేస్తున్నారు. కులాల వారిగా ఓటర్ల లిస్టును తెప్పించుకొని వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. కుల నాయకుడిని పట్టుకొని విందులు వినోదాలు ఏర్పాటు చేస్తున్నారు. నల్గొండ నియోజకవర్గంలో చేరికలు అధికమవుతున్నాయి. కాంగ్రెసు టిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి డబ్బులు ఇస్తున్నారని తెలియడంతో ఒక్కొక్క నాయకుడు 50 100 మందిని తీసుకుపోయి పార్టీలో జాయిన్ అవుతున్నారు. వీరి తోపాటు ఆయా రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను కార్మికులను ప్రత్యేకంగా ఆహ్వానించి దావతులు ఇస్తూ అనేక హామీలు గుప్పిస్తూ వారిని మజ్జిగ చేసుకుని పనిలో ప్రసన్నం చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఓటుకు డబ్బులు కూడా ఇస్తామని తమ యొక్క ఓటు వేయించాలని ప్రాధాయపడుతున్నారు. ఇప్పటికే పోస్టల్ బ్యాలెట్ ఓట్లను కొనుగోలు చేసేందుకు అభ్యర్థులు భేరసారాలు మొదలుపెట్టారు.

పిల్లి శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థికసాయం

హుజూర్‌నగర్, నవంబర్ 13, (మనం న్యూస్): పట్టణంలోని 1వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ ఇటీవల ఆకాల మరణం చెందారు. వారి కుటుంబానికి మున్సిపల్ మాజీ పాలకవర్గం సభ్యులు రూ. 55వేల రూపాయల ఆర్థికసాయం సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లి శ్రీనివాస్ మంచి వ్యక్తిగా, కౌన్సిలర్‌గా గుర్తింపు పొంది ఆకాల మరణం చెందడం చాలా బాధకరమని వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సంజీవ్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్లు తన్నీరు మల్లిఖార్జున్, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్, తేజవత్ రవినాయక్, కంకనాల పుల్లయ్య, కుక్కడపు కాశయ్య, బెల్లంకొండ శ్రీనివాస్, వల్లపుదాసు కృష్ణ, కామిశెట్టి రవి, మీసాల కిరణ్, చింతకాయల రాములు, యర్రంశెట్టి పిచ్చయ్య, తాళ్ళపల్లి బ్రహ్మారెడ్డి, నందిగామ శంభయ్య, కోట ఉమ సతీష్‌లు ఆర్థికసాయం చేశారు.

కలిసికట్టుగా పని చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

- మండల కాంగ్రెస్, సీపీఐ పార్టీల కోఆర్డినేషన్ సమావేశం..
- డాక్టర్.చందా సంతోష్ కుమార్,తుళ్ళూరి బ్రహ్మయ్య, బొల్లోజు అయోధ్య, పుల్లారెడ్డి..

కరకగూడెం, నవంబర్ 13, (మనం న్యూస్): కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ అధ్యక్షతన మండల కాంగ్రెస్, సిపిఐ పార్టీల కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ సభ్యులు, పినపాక నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ చందా సంతోష్ కుమార్, ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్య, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పుల్లారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపే లక్ష్యంగా 6 గ్యారంటీలతో గడప గడపకి ప్రచారం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ.కాంగ్రెస్, సిపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండి ఐక్యమత్యంతో ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ ప్రకటించినటువంటి1. మహాలక్ష్మి2.రైతు భరోసా3.గృహ జ్యోతి4.ఇందిరమ్మ ఇండ్లు5.యువ వికాసం6. చేయూత ఈ 6 గ్యారంటీలను గడప గడపకు తెలియజేయలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కంచుకోట లాంటి పినపాక నియోజకవర్గ గడ్డమీద అందరూ కష్టపడి గతంలో లాగానే మళ్లి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని ఆదేశించారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన అరాచకపాలన, నియంతపాలనను ప్రజలు గమనించారని, కాంగ్రెస్ పార్టీకే ప్రజల మద్దతు ఉందని అటు దేశంలో ఇక్కడ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు,రైతులకు,నిరుద్యోగ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గ నాయకులు బట్టుపల్లి సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, రేగళ్ల సర్పంచ్ కుంజా వసంతరావు, ఉపసర్పంచ్ బాడిష లక్ష్మీనారాయణ,చిరుమల్ల ఉప సర్పంచ్ కొమరం వెంకటేశ్వర్లు, కరకగూడెం ఉప సర్పంచ్ రావుల రవి,మాజీ సర్పంచ్ పోలేబోయిన తిరుపతయ్య, నియోజకవర్గ మైనార్టీ ప్రెసిడెంట్ బషీరుద్దీన్, నియోజకవర్గ యూత్ జనరల్ సెక్రటరీ మిట్టపల్లి నితిన్, మండల సీనియర్ నాయకులు ఏట్టి నరసయ్య, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వంగరి సతీష్, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చంద వెంకటరత్నమ్మ,మండల కార్యదర్శులు షేక్ రఫీ, చంద నాగేశ్వరరావు,మండల నాయకులు ఎర్ర సురేష్,జలగం కృష్ణ, నాయకులు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు పాల్గొన్నారు..

బిఆర్ఎస్‌లో చేరికలు

మహబూబాబాద్, నవంబర్ 13, (మనం న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు లో స్థానిక కౌన్సిలర్ రాష్ట్ర నాయకులు మార్నేనివెంకన్న ఆధ్వర్యంలో పలువురు టిడిపి నేతలు సోమవారం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. టిడిపి ఆవిర్భావం నుంచి ఇప్పటివరకు టిడిపిలోనే ఉంటూ మహబూబాద్ మేజర్ గ్రామపంచాయతీ రెండుసార్లు వార్డు నెంబర్ గా పని చేసిన మాజీ వార్డ్ నెంబర్ సంపత్ భీష్మ ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టిఆర్ఎస్ పార్టీలో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ మరియు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు పిట్టల గోపాల్ మార్నేని కిరణ్, వద్ది నాగయ్య, పంజా కుమార్, తూము నాగరాజు, గుర్రాల శీను, బెజ్జ ఐలేష్, మంద మురళి, గూగుల్ నరేష్, పంజా సుమన్, పిట్టల వేణు,స్థానిక టిఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో ఎంపీ వద్దిరాజు ఇష్టాగోష్టి

- కలిసికట్టుగా ముందుకు సాగుతూ వనమాను గెలిపించాలి
- అభిప్రాయబేధాలు పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని హితవు

భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 13, (మనం ప్రతినిధి): కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో ఎంపీ వద్దిరాజు ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, సీనియర్ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావును భారీ ఓట్ల మెజారిటీతో గెలిపించేందుకు అందరం కలిసికట్టుగా ముందుకు సాగుదామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. ఎంపీ రవిచంద్ర సోమవారం ఉదయం లక్ష్మీదేవిపల్లి బీఆర్ఎస్ ముఖ్యులతో సుమారు గంటన్నరసేపు ఇష్టాగోష్టి జరిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ మధ్య నెలకొని ఉన్న అభిప్రాయబేధాలను పక్కనబెట్టి పార్టీ కోసం, కేసీఆర్ గురించి అంకితభావంతో పనిచేద్దామన్నారు. మీ కష్టనష్టాలలో పాలు పంచుకుంటానని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తక్షణ సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎంపీ రవిచంద్ర వారికి భరోసానిచ్చారు. ఎంపీ వద్దిరాజుతో సమావేశమైన వారిలో జేవీస్ చౌదరి,అన్వర్, లగడపాటి రమేష్, తాండ్ర కృష్ణార్జునులు, ఐకి సత్యనారాయణ, మహేష్, కొల్లి పద్మ తదితర ప్రముఖులు ఉన్నారు.

సిపిఐ అభ్యర్థి కూనంనేని గెలుపే మన ధ్యేయం

- కూనంనేని గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం
- కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షుడు గద్దల రమేష్

పాల్వంచ, నవంబర్ 13(మనం న్యూస్)ః కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, టీజేఎస్ బలపరిచిన సిబిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును గెలిపిస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ గద్దల రమేష్ తెలిపారు. కూటమిలో భాగంగా సిపిఐ పార్టీకి టికెట్ కేటాయించినప్పటికీ, అందరం సహకరిస్తామని అన్నారు. అలాగే అన్ని పార్టీల సమక్షంలో కార్యకర్తలను కలుపుకొని సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి కూనంనేని వెళ్తారని పేర్కొన్నారు. బిఆర్ఎస్ బిజెపి, పార్టీలను ఓడించాలంటే అందరూ గెలుపుకి సహకరించాలని తెలిపారు. కూనంనేని సాంబశివరావు గెలిస్తేనే అందరికీ న్యాయం జరుగుతుందని, అన్ని వర్గాల ప్రజలకు అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని సోమవారం ఏర్పాటు చేసిన వేలేకరుల సమావేశం లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎండి కోఆర్డినేటర్ బుద్ధి కిషోర్, టౌన్ యూత్ అధ్యక్షులు,అధ్యక్షులు మధు, గిరిప్రసాద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రసాద్, గ్రామ అధ్యక్షులు మల్లయ్య, రాము నాయక్, హనుమంత్, సతీష్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించండి

- అండగా నిలబడి అభివృద్ధిని చూపిస్తా
- దళిత కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్

చింతకాని, నవంబర్ 13, (మనం న్యూస్): కారు గుర్తుపై ఓటేసి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు కోరారు. చింతకాని మండలం సీతంపేట, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం గ్రామాల్లో కొండబాల కోటేశ్వరరావుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమల్‌రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే కెసిఆర్ సహకారంతోనే చింతకాని మండలం వ్యాప్తంగా అభివృద్ధి పనులు పూర్తి చేసుకున్నామన్నారు. దళిత కుటుంబాలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అని, మండలం మొత్తం ప్రతి కుటుంబానికి దళిత బంధు అందించిన బిఆర్ఎస్ కారు గుర్తుపై ఓటేసి అండగా నిలవాలని కోరారు. తిరిగి మళ్లీ అధికారంలోకి రాగానే అర్హులైన పేద మహిళలందరికీ రూ.400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. అలానే కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా కింద రూ 5 లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. సౌభాగ్య లక్ష్మి పథకం కింద అర్హులైన మహిళలందరికీ రూ.3000 వేల రూపాయలు జీవన భృతి అందిస్తామని పేర్కొన్నారు ఆరోగ్య రక్ష కింద రూ.15 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీని వర్తింప చేస్తామని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కేసిఆర్ కిట్, రెట్టింపు ఆసరా పెన్షన్లు, నిరంతర విద్యుత్ సరఫరా, రైతన్నలకు ఉచిత విద్యుత్ సరఫరా లాంటి ఎన్నో అద్భుతమైన సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేసి ప్రతి ఇంటికి అందించిన ఘనత కేసీఆర్‌దేనన్నారు కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 24 గంటలు పాటు విద్యుత్ సరఫరా అందించిన రాష్ట్రం ఒక తెలంగాణ మాత్రమే అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి అభివృద్ధి, సంక్షేమంలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రాన్ని నిల్పిన కేసీఆర్‌కి మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భద్రాదిపై చిన్న చూపెందుకు...?

- పది కిలోమీటర్ల దూరంలో ఎన్నికల సభకు వస్తావ్
- రామయ్యను దర్శించుకోవాలన్న సోయి లేదా కేసీఆర్
- భద్రాచలానికి వస్తే ప్రజలు గల్లా పట్టి నిలదీస్తారన్న భయమా
- సిఎం సభ పెట్టించలేని తెల్లం వెంకట్రావు అభివృద్ధి చేస్తాడా
- భద్రాచలం ఎంఎల్ఏ, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య

భద్రాచలం ,నవంబర్ 14 (మనం న్యూస్)ః దక్షిణ అయోధ్య అయిన భద్రాచలం ప్రాంతం అంటే నీకెందుకు అంత చిన్నచూపు అంటూ కేసీఆర్‌ను భద్రాచలం ఎంఎల్ఏ, కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య ప్రశ్నించారు. 15 రోజుల్లో మూడుసార్లు జిల్లా పర్యటనకు వచ్చిన సిఎం కేసీఆర్‌కు రామయ్యను దర్శించుకోవడానికి సమయం లేదా అని ప్రశ్నించారు. భద్రాచలం మీద ఉన్న ప్రేమ ఇదేనా, భద్రాచల రామయ్య మీద ఉన్న నిబద్ధత ఇదేనా, రామయ్య నే పట్టించుకోని వాడు, ఈ ప్రాంత ప్రజలను, సమస్యలను పట్టించుకుంటాడా ఒక్కసారి ఆలోచించండంటూ నియోజకవర్గ ప్రజలను ఎంఎల్ఏ కోరారు. భద్రాద్రి రాముడు, తెలంగాణ దేవుడు అంటూ ఆనాటి తెలంగాణ ఉద్యమంలో ప్రతి గొంతుక నినాదంగా రామయ్య పేరుని ఉచ్చరించారని, భద్రాద్రి రామయ్య లేనిది తెలంగాణ మాకు అవసరం లేదనే కదా తెలంగాణ ప్రజలందరం కొట్లాడి తెచ్చుకున్నామని, అలాంటి భద్రాచలంపై ముఖ్యమంత్రి కేసీఆర్ వివక్ష చూపుతున్నారని ఆయన విమర్శించారు. ఓట్లు అడగటానికి వచ్చే బిఆర్ఎస్ నాయకులను ఈ విషయంపై నిలదీయండని ప్రజలను ఎమ్మెల్యే కోరారు. భద్రాచలానికి కేవలం 5 కిలోమీటర్ల దూరంలో జరిగే ఎన్నికల సభకు కేసీఆర్ ను తెచ్చుకోవడం చేతనవుతుంది కానీ, అదే కేసీఆర్ ని రామయ్య పాదాల దగ్గరకు ఎందుకు తీసుకురాలేకపోతున్నా రంటూ ఓట్ల కోసం వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీసి అడగాలని కోరారు. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి ఎన్ని సంవత్సరాలలో, రామయ్య కి పట్టు వస్త్రాలు సీఎం హోదాలో తీసుకురాని కేసీఆర్, కనీసం ఎన్నికల టైం లో కూడా భద్రాచల ప్రాంతానికి రాలేదంటే, రేపు మళ్లీ గెలిస్తే భద్రాచల ప్రాంతాన్ని కన్నెత్తైనా చూస్తాడా అని ప్రశ్నించారు. మాయ మాటల దొర కేసీఆర్ కు, దొర బానిసగా మన దగ్గరికి వస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావుకు ఈ ఎన్నికల్లో ఓడించి సరైన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

సూర్యాపేట టౌన్ నవంబర్ 13, మనం న్యూస్: వానకాలం రైతులు పండించిన పంటను విక్రయించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే కర్షకులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌళిక వసుతులు కల్పించాలని జడ్పీ చైర్ పర్సన్ గుజ్జ దీపిక అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... గ్రామాలలో నెలకొన్న సమస్యలు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను గుర్తించి వాటిని సరిచేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. గ్రామాలలో పిహెచ్‌సి, పల్లె దవఖానలలో ప్రజలకు ఆరోగ్య సేవల విషయంలో ఏలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని తెలిపారు. అధికారులు సమావేశానికి తప్పకుండా రావాలని, రాని పరిస్థితిలో ఉంటే తప్పకుండా కార్యాలయానికి, తనకు తెలపాలన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ..... రైతులు తమ పంటపోలాల్లో వినియోగించిన సీడ్స్ విషయంలో నష్టపోయిన వారికి వ్యవసాయ శాఖ అధికారులు పరిహారం, ఇటీవల కురిసిన వర్షాలకు కోతకు వచ్చిన పంటపోలాలు నెలకు ఒరిగిపోయాయని వారికి పరిహారం చెల్లించాలని, గ్రామశాఖలో పని చేసే సిబ్బందికి జీతాలు కొన్ని నెలలుగా ఇవ్వడంలేదని, చాలా ఏళ్లుగా పని చేస్తున్న సిబ్బందిని కొంతమందిని సర్పంచ్‌లు ఇష్టానుసారంగా తీసివేస్తున్నారని హుజుర్‌నగర్ జడ్పీటిసి, ఎంపిపి సైదిరెడ్డి, శ్రీనివాస్‌లు సభదృష్టికి తీసుకువచ్చారు. అదేవిధంగా రైతుబంధు గురించి అడుగగా ఈ నెల చివరి వరకు వస్తుందని వ్యవసాయఅధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ సురేష్, ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగులంతా ఏకం కావాలిః వట్టె

సూర్యాపేట టౌన్ నవంబర్ 13, మనం న్యూస్: అవినీతి ప్రభుత్వాన్ని కూలదోయడానికి నిరుద్యోగులంతా ఏకంకావాలని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆయన సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రజల కోసం ఏదైనా చేయాలని మంత్రిని అడిగితే తనపై అక్రమ కేసులు బనాయించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ ప్రవీణ్‌ను సిఎంగా గెలిపిస్తే ప్రజలందరికి నాణ్యమైన విద్య, వైద్యం అందించేందుకు కృషి చేస్తారని అన్నారు. 26వేల కోట్ల రూపాయలను నిరుద్యోగుల నుంచి వసూలు చేసిన దొంగ ప్ర భుత్వాన్ని గద్దె దించాలన్నారు. నిరుద్యోగులందరు రాబోయే ఎన్నికల్లో ఏనుగు గుర్తును ఓటు వేసి గెలిపించాలని కోరారు. నియోజకవర్గంలోని పలు మండలాలు, పట్టణానికి చెందిన పలువురు పార్టీ కండువ కప్పుకున్నారు.

కేసీఆర్‌తోనే సమగ్రాభివృద్ధి

- వైరా బిఆర్ఎస్ అభ్యర్థి బానోత్ మదన్ లాల్
- మండలంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం

ఏన్కూరు, నవంబర్ 13, (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ తోనే సమగ్రాభివృద్ధి చెందుతుందని వైరా బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ అన్నారు. సోమవారం ఏన్కూరు మండలంలోని నూకలంపాడు, జన్నారం, జన్నారం ఎస్టీ కాలనీ, కోనాయిపాలెం, గార్లఒడ్డు, ఏన్కూరు, టిఎల్ పేట గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ, ఎన్నికల మేనిఫెస్టోను, బిఆర్ఎస్ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. ఈ సందర్భంగా మదన్ లాల్ మాట్లాడుతూ.. పోరాడి సాదించుకున్న తెలంగాణాను సీఎం కేసీఆర్ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారన్నారు. ధరణి, రైతుబంధు, రైతుబీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ భగీరథ, 24 గంటల ఉచిత విద్యుత్, దళితబంధు, బీసీ బంధు వంటి అనేక సంక్షేమ పథకాలను సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి బాదావత్ బుజ్జి, దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, పార్టీ మండల అధ్యక్షుడు బానోతు సురేష్ నాయక్, గార్లఒడ్డు దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ భూక్య చందులాల్, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, సర్పంచులు భూక్య శివ, చిర్రా రుక్మిణి, వర్స మల్లేష్, భూక్య విజయకుమారి, భూక్య కాంతి బాలాజీ, గూగులోతు ప్రసాద్, ఉప సర్పంచులు నామా వెంకయ్య, వేముల రమేష్ బాబు, నాయకులు యండ్రాతి మోహన్ రావు, పాన్సం హరికృష్ణ, ఏరువ నవీన్, చిర్రా వెంకన్న, పఠాన్ జలాల్ ఖాన్, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, అజ్మీర రైలు, శంకర్, షేక్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

ఎవరు ఎన్ని కుట్రలు చేసిన పాలకుర్తి గడ్డ మీద గెలిచేది కాంగ్రెస్సే

తొర్రూరు, నవంబర్ 13, (మనం న్యూస్): పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి నామినేషన్ ఆమోదించిన సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పక్షాన శాలువాతో సన్మానించారు. ఈ సంద్భంగా యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఎవరు ఎన్ని కుట్రలు చేసినా పాలకుర్తి సోమేశ్వర స్వామి ఆశీస్సులతో పాలకుర్తి గడ్డ మీద గెలిచేది కాంగ్రెస్సే అని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గ అభ్భివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. స్థానికేతరుడైన దయాకర్ రావును ఓట్లతో ఓడించి పర్వతగిరికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, పాలకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసు హరీష్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గోనె మహేందర్ రెడ్డి, నాయకులు రమేష్, లోంక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో ఉండే వ్యక్తి లోకల్ ఎలా అవుతాడు....!

ఖమ్మం రూరల్, నవంబర్ 13, (మనం న్యూస్): హైదరాబాద్‌లో స్థిరపడి రాజకీయ లబ్దికోసం తిరిగి వస్తే ఆ వ్యక్తి లోకల్ ఎలా అ వుతాడని... ఇప్పుడు మళ్లీ ఓడిపోతే హైదరాబాద్‌కు తిరిగి వెళ్లి పోతా డని పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివా స రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కందాలను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశా రు. ఖమ్మం రూరల్ మండలంలోని రాజీవ్ స్వగృహాకాలనీలో సోమ వారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా హాజరై న ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంతోనే అందరి బతుకుల కు వెలుగులు వస్తాయన్నారు. ఈసారి అధికారంలోకి వచ్చేది పక్కా కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలిపారు. ఈ విషయాన్ని ఎవరిని అడిగినా చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్రంలోనే కాంగ్రెస్ పార్టీకి అత్యధిక మెజా రిటీ వచ్చేలా తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వ రరావుఉన్నారు.

అసలు సవాల్ వాళ్లతోనే..!

- ఐసీసీ టోర్నీలలో భారత్-కివీస్ పోరులో ఎడ్జ్ ఎవరికి..?

భారత్ వేదికగా జరుగుతున్న వన్డే వరల్ కప్లో లీగ్ దశ పోటీలు ముగిసి మరో రెండు రోజుల్లో నాకౌట్ పోటీలు మొదలుకానున్నాయి. పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో ఉన్న భారత్.. నాలుగో స్థానంలో ఉన్న న్యూజిలాండ్తో ఈనెల 15న ముంబైలోని వాంఖేడే వేదికగా తొలి సెమీస్లో తల పడనుంది. ఐసీసీ టోర్నీలలో భారత్కు కివీస్పై రికార్డు ఎలా ఉంది..? ఇండియా - న్యూజి లాండ్ మధ్య ఐసీసీ టోర్నీలలో ఆధిపత్యం ఎవరిది..? వంటి విషయాలు ఇక్కడ చూద్దాం.

వన్డే వరల్ కప్లలో..

తొలి వన్డే వరల్ కప్ జరిగిన 1975 నుంచి భారత్.. న్యూజిలాండ్లు తలపడుతున్నాయి. ఈ ఇరు జట్ల మధ్య 10 మ్యాచ్లలో భారత్ నాలుగు గెలవగా కివీస్ ఐదు గెలిచింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. 1975, 1979లలో భారత్పై కివీస్ పైచేయి సాధించగా భారత్ తొలిసారి వన్డే వరల్ కప్ గెలిచిన 1983లో రెండు మ్యాచులలో కివీస్ను ఓడించింది. కానీ ఆ తర్వాత 1992, 1999లలో మళ్లీ న్యూజిలాండ్ గెలిచింది. 2003లో భారత్ విజయం సాధించింది. 2019లో గ్రూప్ దశలో ఇరు జట్ల మధ్య మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయింది. కానీ సెమీస్ మ్యాచ్ను మాత్రం భారత అభిమానులు ఇప్పట్లో మరిచిపోరు. ధోని రనౌట్తో భారత విజయావకాశాలు కుప్పకూ లాయి. ఆ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన కివీస్.. నిర్ణీత 50 ఓవర్లలో 239 పరుగులే చేసింది. లక్ష్య ఛేదనలో భారత్.. 49.3 ఓవర్లలో 221 పరుగులకు ఆలౌట్ అయింది. ఫలితంగా కివీస్ 18 పరుగులు తేడాతో విజయం సాధించింది.

ఛాంపియన్స్ ట్రోఫీలోనూ..

భారత్-న్యూజిలాండ్లు ఛాంపియన్స్ ట్రోఫీలో ఒక్కసారి మాత్రమే తలపడ్డాయి. 1998 ఎడిషన్లో ఇరుజట్ల మధ్య ఫైనల్ జరిగింది. కానీ ఫైనల్లో భారత్కు ఓటమి తప్పలేదు.

పొట్టి ఫార్మాట్లలో..

టీ20 వరల్ కప్లలో కివీస్.. భారత్పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. ఇప్పటివరకూ టీ20 ప్రపంచకప్లలో ఇరు జట్ల మధ్య మూడు మ్యాచ్లు జరుగగా మూడింటిలోనూ కివీస్ దే విజయం.

టెస్ట్ ఛాంపియన్షిప్లో..

2019లో భారత్ను దెబ్బ కొట్టిన కివీస్.. మరోసారి 2021 వరల్ టెస్ట్ ఛాంపియన్షిప్లో కూడా షాకిచ్చింది. ఆ ఏడాది ఇంగ్లండ్లో జరిగిన డబ్ల్యూటీసీ ఫైనల్స్లో భారత్ను ఓడించి టైటిల్ను సొంతం చేసుకుంది.

2023లో..

కివీస్పై భారత్కు ఘనమైన రికార్డు లేకున్నా ప్రస్తుతం స్వదేశంలో టీమిండియా అదర గొడుతోంది. గ్రూప్ దశలో అపజయమే లేని భారత్.. కొద్దిరోజుల క్రితమే ధర్మశాల వేదికగా జరి గిన మ్యాచ్లో ఆ జట్టును ఓడించింది. రోహిత్, గిల్, కోహ్లీ, శ్రేయస్, రాహుల్లు ఫామ్లో ఉండటం.. పేస్ త్రయం షమీ, సిరాజ్, బుమ్రాలతో పాటు స్పిన్నర్లు కుల్దీప్, రవీంద్ర జడేజాలు జోరు మీదున్నారు. ఈ జోరు ఇలాగే కొనసాగితే ఐసీసీ టోర్నీలలో కివీస్ గండాన్ని దాటడం పెద్ద కష్టమేమీ కాదు.

వరల్డ్ కప్ వైఫల్యం..
పాక్ బౌలింగ్ కోచ్ రాజీనామా

వన్డే వరల్డ్ కప్లో భారీ అంచనాలతో బరిలోకి దిగి కనీసం లీగ్ దశ కూడా దాటకుండా ఇంటిబాట పట్టిన పాకిస్తాన్ క్రికెట్ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఆ జట్టు బౌలింగ్ కోచ్గా ఉన్న సౌతాఫ్రికా మాజీ పేసర్ మోర్నీ మోర్కెల్.. తన బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. వరల్ కప్ ముగిసి బాబర్ సేన పాకిస్తాన్లో ల్యాండ్ అయ్యాక మోర్నీ ఈ నిర్ణయం తీసుకున్నాడు. ఈ ఏడాది జూన్లో పాకిస్తాన్ జట్టుతో కలిసిన మోర్నీ.. ఆరు నెలలు కూడా గడవకుండానే తన బాధ్యతల నుంచి విరమించాడు.

ప్రపంచకప్లో పాకిస్తాన్ తొమ్మిది మ్యాచ్లలో నాలుగింట మాత్రమే విజయం సాధించి ఐదు మ్యాచ్లలో ఓడి పాయింట్ల పట్టికలో ఐదో స్థానంతో సరిపెట్టుకుంది. గతనెలలో అహ్మదాబాద్ వేదికగా భారత్తో ముగిసిన మ్యాచ్లో ఓడిన తర్వాత పాక్ వరుసగా మూడు మ్యాచ్లలో అపజయాల పాలైంది. తర్వాత కివీస్తో గెలిచినా చివరి మ్యాచ్లో ఇంగ్లండ్ చేతిలో కంగుతింది. ఈ టోర్నీలో పాకిస్తాన్ బ్యాటింగ్ కంటే బౌలింగ్ వైఫల్యమే ఆ జట్టును నిండా ముంచింది. పాక్ ప్రధాన బౌలర్లుగా ఉన్న షహీన్ అఫ్రిది, హరీస్ రౌఫ్లతో పాటు పలు మ్యాచ్లలో ఆడిన హసన్ అలీ, మహ్మద్ వసీం (జూనియర్)లు భారీ పరుగులిచ్చుకున్నారు. ముఖ్యంగా హరీస్ రౌఫ్ అయితే ఈ టోర్నీలో ఏకంగా 500కు పైగా పరుగులిచ్చి ఒక వరల్డ్ కప్ ఎడిషన్లో అత్యధిక పరుగులు సమర్పించుకున్న బౌలర్గా చెత్తరికార్డు నమోదు చేశాడు. పేసర్లతో పాటు స్పిన్నర్లు కూడా భారత పిచ్లపై ఏమాత్రం ప్రభావం చూపలేదు. బౌలర్ల వైఫల్యంతో పాకిస్తాన్ మాజీలు మోర్నీ మోర్కెల్ విమర్శలు గుప్పించారు. వసీం అక్రమ్తో పాటు ముస్తాక్ అహ్మద్ వంటి ఆటగాళ్లు పాక్ బౌలింగ్పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో మోర్నీ తన పదవి నుంచి తప్పుకున్నాడు. కాగా మోర్నీ రాజీనామాను పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) అంగీకరించింది. పాకిస్తాన్ జట్టు తమ తర్వాత మ్యాచ్లను ఆస్ట్రేలియాతో ఆడనుంది. రాబోయే నెలలో బాబర్ సేన.. ఆస్ట్రేలియాలో మూడు మ్యాచ్లు టెస్టు సిరీస్ ఆడాల్సి ఉంది.



భారత్-కివీస్ సెమీస్ పోరులో వర్షం పడితే..?

మ్యాచ్ రద్దైతే ఫైనల్ చేరేదెవరు..?

వన్డే వరల్ కప్లో భాగంగా ఈనెల 15న భారత జట్టు.. ముంబైలోని ప్రఖ్యాత వాంఖెడే స్టేడియంలో న్యూజిలాండ్తో తొలి సెమీఫైనల్లో ఆడనుంది. ఇప్పటికే ఇరు జట్లూ ముంబైకి చేరుకుని ప్రాక్టీస్ షురూ చేశాయి. బుధవారం జరుగబోయే ఈ మ్యాచ్కు వర్షం ముప్పు ఉందా..? ఒకవేళ వర్షం పడితే మ్యాచ్ రద్దు కావాల్సిందేనా..? ఈ మ్యాచ్కు రిజర్వ్ డే ఉందా..? వర్షం వల్ల మ్యాచ్ రద్దైతే ఫైనల్ చేరేది ఎవరు..? వంటి వివరాలు ఇక్కడ చూద్దాం.

వాతావారణం ఇలా..

తొలి సెమీస్ జరుగబోయే వాంఖెడేలో బుధవారం వర్షం కురిసే అవకాశాలైతే లేవని 'వెదర్.కామ్' స్పష్టం చేసింది. ఆ రోజంతా వాతావరణం తేమగా ఉంటుందని, వేడి ఉష్ణో గ్రతలు అధికంగా ఉంటాయని తెలిపింది. బుధవారం పగటి ఉష్ణోగ్రతలు 35 సెంటిగ్రేడ్ల నుంచి 25 సెంటిగ్రేడ్ మధ్య ఉండనున్నాయని పేర్కొంది. మ్యాచ్ జరిగే మధ్యాహ్నం రెండు గంటల నుంచి రాత్రి పది గంటల దాకా వర్షం కురిసే అవకాశాలైతే ససేమిరా లేవని తేట తెల్లం చేసింది. అయితే పగటి పూట తేమ 35 శాతంగా ఉండగా చీకటి పడే కొద్దీ పెరగ నుంది. రాత్రి 7 గంటలకు 55 శాతం, పదిగంటలకు 57 శాతం ఉండనుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఒకవేళ వర్షం పడితే..?

బుధవారం వాంఖెడేలో వర్షం పడే అవకాశాలు లేకున్నా ఒకవేళ ప్రకృతి ప్రతాపం చూపిస్తే మాత్రం నాకౌట్ మ్యాచ్ల (రెండు సెమీస్, ఒక ఫైనల్)కు రిజర్వ్ డే ఉంది. ఒకవేళ బుధవారం వర్షం కారణంగా ఆట సాగకపోయినా గురువారం మ్యాచ్ నిర్వహిస్తారు. గురు వారం కూడా ఆట సాధ్యం కాకుంటే మాత్రం పాయింట్ల పట్టిక ఆధారంగా విజేతను నిర్ణయి స్తారు. అలా జరిగితే భారత్కే ఫైనల్ చేరే అవకాశాలుంటాయి. లీగ్ దశలో ఆడిన తొమ్మిదిం టిలో తొమ్మిది గెలిచిన భారత్.. 18 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా 9 మ్యాచ్లలో ఐదు మాత్రమే గెలిచిన కివీస్కు 10 పాయింట్లున్నాయి. 2019 వన్డే వరల్ కప్ సెమీఫైనల్లో కూడా ఈ రెండు జట్ల మధ్యే తొలి సెమీస్ జరిగింది. వర్షం కారణంగా రిజర్వ్ డేకు మారిన ఆ మ్యాచ్లో పలితం భారత్కు అనుకూలంగా రాలేదు.

మనం సినిమా
manamcinema

ముగిసిన చంద్రమోహన్ అంత్యక్రియలు

టాలీవుడ్ ప్రముఖ నటుడు చంద్రమోహన్ అంత్యక్రియలు ముగిశాయి. హైదరాబాద్లోని పంజాగుట్ట శ్మశానవాటికలో చంద్రమోహన్ కుటుంబ సభ్యులు, అభిమానులు, సినీ ప్రముఖుల సమక్షంలో సంప్రదాయాల ప్రకారం అంతిమ సంస్కారాలు పూర్తయ్యాయి. అంతకుమందు ఫిల్మ్నగర్లోని ఆయన నివాసం నుంచి అంతిమయాత్ర ప్రారంభమైంది. కుటుంబసభ్యులు, పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు పెద్ద సంఖ్యలో అంతిమయాత్రలో పాల్గొని చంద్రమోహన్కు కడసారి వీడ్కోలు పలికారు. అనంతరం పంజాగుట్టలోని శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న చంద్రమోహన్ అపోలో దవాఖానలో చికిత్స పొందుతూ శనివారం తుదిశ్వాస విడిచిన విషయం తెలిసిందే. ఆయన మృతి పట్ల ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీతో పాటు వివిధ సినీ పరిశ్రమల ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. చంద్రమోహన్ ఎన్నో మరుపురాని సినిమాలతో సినీ ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా జీవించి ఉంటారని గుర్తు చేసుకున్నారు.

మూవీ లవర్స్కు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని నటి కీర్తిసురేశ్ . మహానటి సినిమాతో నేషనల్ అవార్డు అందుకున్న ఈ భామ తెలుగు, తమిళ, మలయాళ భాషల్లో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. ఈ ఏడాది దసరా సినిమాలో వెన్నెల పాత్రతో మరోసారి తెలుగు ప్రేక్షకులకు ఫిదా చేసింది. మామన్నన్తో మంచి హిట్టందుకుంది. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే కీర్తిసురేశ్ ఎక్కువగా సంప్రదాయ వస్త్రధారణలో కనిపించేందుకు ఇష్టపడుతుందని తెలిసిందే. తాజాగా ఈ బ్యూటీ చీరకట్టులో నెట్టింట అందాలు ఆరబోస్తోంది. దసరాలో ఛమ్ కీలా అంగీలేసి పాటను గుర్తు చేస్తూ ఛమ్ కీలా చీరకట్టులో ధగధగ మెరుస్తూ నెటిజన్లను కట్టిపడేస్తుంది. పసుపురంగు చీరలో పడుచుదనం ఉట్టిపడేలా కనిపిస్తున్న కీర్తిసురేశ్ ఫొటోలు కుర్రకారుకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. కీర్తిసురేశ్ తమిళంలో నాలుగు సినిమాలు చేస్తుండగా.. అన్నీ షూటింగ్ దశలో ఉన్నాయి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500037.Telangana and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. E-mail Id: editor@manamnews.com.